

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :188 | మంగళవారం నవంబర్ 03, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి

అమిత్ షా

మహా పాదయాత్ర

- హైదరాబాద్‌కు చేరుకున్న అమిత్‌షా.
- బేగంపేటలో భాజపా నేతల ఘనస్వాగతం.
- భాగ్యలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు.
- పార్టీ ముఖ్యనేతలతో భేటీ.
- చిరంజీవి, రాంచరణ్‌తో సమావేశం!
- కాంగ్రెస్ కుట్రలపై అమిత్‌షా విమర్శలు.
- ప్రజాస్వామ్య పరిరక్షణకు మహా పాదయాత్ర.

2 లో



సాయంత్రం 4 గంటలకు యాత్ర ప్రారంభం.

హైదరాబాద్: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హైదరాబాద్ చేరుకున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టులో ఆయనకు భాజపా నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం చార్మినార్ వద్ద భాగ్యలక్ష్మి అమ్మవారిని అమిత్‌షా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత హోటల్ ఐటీసీ కాకతీయకు ఆయన చేరుకోనున్నారు. భోజన విరామం అనంతరం పార్టీ ముఖ్యనేతలతో భేటీ కానున్నారు. సినీ నటులు చిరంజీవి, రాంచరణ్‌తో పాటు పారిశ్రామికవేత్త మైహోం రామేశ్వర్‌రావు అమిత్‌షాను కలవనున్నట్లు సమాచారం.



దీపావళి వేళ..

బిల్లీలో గ్రీన్ క్రాకర్స్‌కు 'సుప్రీం' అనుమతి

- దీపావళికి గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీంకోర్టు అనుమతి.
- నవంబర్ 7, 8 తేదీల్లో మాత్రమే అనుమతి.
- ఉదయం 6--7, రాత్రి 8--10 గంటల వరకు కాల్చుకోవచ్చు.
- ఆసుపత్రులు, వృద్ధాశ్రమాల వద్ద 300 మీటర్ల నిషేధం.
- బేరియం బాణసంచాకు అనుమతి లేదు.

2లో..

మురసు తుపానుపై

అప్రమత్తంగా ఉండాలి

- నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై తీవ్ర ప్రభావం.. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి: డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



2 లో

రెవెన్యూ, ఫారెస్ట్

సరిహద్దు వివాదాలకు

జాయింట్ సర్వేతో శాశ్వత పరిష్కారం



-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- భూ సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం.
- రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల సంయుక్త సర్వేలు.
- ఆధునిక సాంకేతికతతో భూముల హద్దుల గుర్తింపు.
- రైతులు, సామాన్యులకు నష్టం కలగకూడదు.
- భూ రికార్డుల్లో పారదర్శకత, ఖచ్చితత్వమే లక్ష్యం.
- జిల్లా, మండల స్థాయిలో సమన్వయ కమిటీల ఏర్పాటు.
- దశాబ్దాల భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం.
- సర్వేలకు రైతులు, ప్రజలు సహకరించాలి: మంత్రి పొంగులేటి.

2 లో

రెవెన్యూ, అటవీ (ఫారెస్ట్) భూముల సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు మరియు సర్వే, సెటిల్‌మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ..రెండు విభాగాల సరిహద్దు వివాదాల వల్ల సామాన్య ప్రజలు, రైతులు ఏమాత్రం నష్టపోకూడదని...రెండు విభాగాలు పూర్తి సమన్వయంతో జాయింట్ సర్వేలు నిర్వహించాలని మంత్రి స్పష్టం చేశారు. రెవెన్యూ, ఫారెస్ట్ విభాగాలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టాలని , ఈ సర్వేలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల సహాయంతో నిర్వహించి భూములకు స్పష్టమైన సరిహద్దులను గుర్తించాలని సూచించారు. శాస్త్రీయంగా సరిహద్దులను నిర్ధారించడం ద్వారా భవిష్యత్తులో తిరిగి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా శాశ్వతంగా తెరపడుతుందని మంత్రి పేర్కొన్నారు.

నౌకాదళానికి ఎనిమిది అత్యాధునిక యుద్ధనౌకలు

రూ.53,866.50 కోట్లతో జీఆర్ఎస్ఈ, జీఎస్ఎల్‌తో రక్షణ శాఖ ఒప్పందాలు

స్వదేశీ రూపకల్పన, నిర్మాణంతో రక్షణ రంగంలో ఆత్మనిర్భరతకు ఊతం



2లో..

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 14 నెలల చిన్నారి మృతి



2లో..

మోదీ సర్కారును దెబ్బతీసే కుట్ర: బండి సంజయ్



2 లో



రాప్తాడు ఘటన

నిందితుడు హేమంత్‌కు తీవ్ర గాయాలు.

- పోలీసు కాల్పుల్లో కుడి కాలుకు గాయం.
- రక్తప్రసరణ లేక కాలు కుళ్లిపోయింది.
- కుడి కాలు సగభాగం తొలగించే పరిస్థితి.
- ఎక్స్‌రేలో బుల్లెట్లు కనిపించలేదు.

2 లో

మురసు తుఫానును

సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి



అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు..

దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ వర్షాలపై సమీక్ష

- మురసు తుఫాను ప్రభావంపై పూర్తి సమీక్ష
- దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలకు అధికారుల అప్రమత్తత ఆదేశం
- వర్షాల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టాలి
- ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యం



2 లో



తుఫాను కదలికపై నిరంతర నిఘా

జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఆదేశాలు



లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

"ప్రజల ప్రాణాలే ప్రధానం" -చంద్రబాబు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపాదకీయం

వాటాల్లో మోసాలు.. వారసుల జగడాలు

ఈ ఉదంతం రాజకీయ పార్టీలకు ఒక గుణపాఠం వంటిది. అధికారంలో ఉన్నప్పుడు అపరిమిత సంపద కోసం పరిగెత్తకూడదని సూచిస్తోంది. అక్రమంగా కానీ, సక్రమంగా కానీ సంపాదించుకొని ఉంటే వాటిని పిల్లలకు సమానంగా పంచేయండి. బినామీల పేరిట కొనుగోలు చేయవద్దు. వైఎస్ చేసిన తప్పు చేయకూడదని ఈ ఉదంతం చెబుతోంది. కేటీఆర్‌తో కవిత విభేదించడానికైనా, జగన్ రెడ్డితో షర్మిల విభేదించడానికైనా ఆస్తులతో పాటు అధికారంలో వాటా దక్కకపోవడమే ప్రధాన కారణం కాదని చెప్పగలరా?వైఎస్ మరణించి ఉండకపోతే ఆస్తుల పంపకాలు జరిపించి ఉండేవారేమో! ఇప్పుడు ఆయన లేరు కనుక కుటుంబ పెద్దగా జగన్ రెడ్డి కొంత ఉదారంగా వ్యవహరించి ఉంటే ప్రస్తుత వివాదాలు తలెత్తి ఉండేవి కావు. రాజశేఖర రెడ్డి సతీమణి విజయలక్ష్మి ప్రస్తుతం నిస్సహాయురాలు. ఆమె అనుభవిస్తున్న మానసిక క్షోభ పగ వారికి కూడా ఎదురవకూడదు. యలహంకలోని భవనాలు, భూమి తనకు ఎలా సమకూరాయో జగన్ రెడ్డి చెప్పగలరా? అడ్డదారుల్లో సంపాదించుకున్న వాటి కోసం మంకు పట్టుకుపోయి అల్లరిపాలయ్యేకంటే రక్తం పంచుకు పుట్టిన చెల్లి పట్ల ఉదారత్వం ప్రదర్శిస్తే బాగుండును అని జగన్ రెడ్డికి ఎవరు చెప్పాలి?బెంగళూరులో ప్రస్తుతం తాను నివాసం ఉంటున్న భవనంలోనే తన కుమార్తె వివాహం జరిపించాలని షర్మిల నిర్ణయించుకున్నారు. అయితే షర్మిల ఉంటున్న భవనానికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న జగన్ రెడ్డి భద్రతా కారణాలు చూపించి అక్కడ పెళ్లి చేయవద్దని చెల్లికి లేఖ రాశారు. దీంతో షర్మిల కుమార్తె వివాహ వేదిక మారింది. ఇది ఆ కుటుంబానికి చెందిన అంతర్గత వ్యవహారం మాత్రమే అయి ఉంటే మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదు. జగన్ రెడ్డి, షర్మిల కోసం యలహంకలో దాదాపు 20 ఎకరాలలో రెండు భవనాలను నిర్మించింది ఎవరు? ఇప్పుడు ఆ భవనాలకు యజమానురాలిగా రికార్డుల్లో ఉన్న సుగుణమ్మనే నిర్మించారా? వాటిని ఆమె స్వయంగా సంపాదించిన సొమ్ముతో నిర్మించారా? లేక రాజశేఖర రెడ్డి కుటుంబం అక్రమంగా సంపాదించిన సొమ్ముతో నిర్మించారా? అన్న ప్రశ్నలకు మాత్రం సమాధానాలు రావలసి ఉంది.స్థానిక సంస్థల ఫలితాలు ప్రభుత్వ పనితీరుకు గీటురాయి కానేకావు. వివిధ కారణాల వల్ల స్థానిక ఫలితాలు అధికారంలో ఉన్న పార్టీలకు అనుకూలంగా వస్తాయి. సాధారణ ఎన్నికల గడువుకు రెండేళ్లలోపు జరిగే ఉప ఎన్నికలు, శాసన మండలి స్థానాలకు జరిగే ఎన్నికల ఫలితాల సరళే సాధారణ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది.ఈ వాస్తవం అన్ని పార్టీలకూ తెలుసు. ఐదేళ్ల క్రితం తెలంగాణలో జరిగిన స్థానిక ఎన్నికల్లో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 90ని పైగా సీట్లు గెలుచుకుంది. రెండేళ్లకు ఆ పార్టీ ఓడిపోయింది. ఏపీలోనూ ఇదే పరిస్థితి. ఇంతోటి దానికి స్థానిక ఎన్నికలకు పార్టీలెందుకు సిగపట్లకు దిగుతాయో తెలియదు.నిజానికి స్థానిక సంస్థలను గెలుచుకున్న అధికార పార్టీకి సాధారణ ఎన్నికల్లో అవే గుదిబండలుగా మారతాయి. తొంభై శాతం స్థానాలు గెలుచుకున్నామని జబ్బలు చరుచుకుని తాత్కాలికంగా పొంగిపోయి ఆ తర్వాత సాధారణ ఎన్నికల్లో చతికిలపడటం ఎందుకు? స్థానిక ఫలితాలు సహజంగానే అధికార పార్టీకి అనుకూలంగానే ఉంటాయి. కనుక ప్రతిపక్షం కూడా పంతాలకు పోయి ఇల్లూ ఒళ్లూ హూనం చేసుకోవడం ఎందుకు?

తాము చేస్తే సంసారం.. ఇతరులు చేస్తే వ్యభిచారమా? రాజకీయ నాయకులు తరచుగా ఈ ప్రశ్న అడుగుతూ ఉంటారు. అయితే దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలూ ఆత్మస్తుతి, పరనిందనే నమ్ముకుంటున్నాయి. అవకాశం లేనివాళ్లు.. అంటే అధికారం లేనివాళ్లు ఆక్రందనలు చేస్తారు. అధికారంలో ఉన్నవాళ్లు తమ చర్యలను సమర్థించుకుంటూ ఉంటారు. ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం కూడా పరిపాటిగా మారింది. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికల సందర్భంగా చోటుచేసుకుంటున్న ఆరోపణలు, ప్రత్యారోపణలే ఇందుకు నిదర్శనం. ఈ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమర్శిస్తున్నారు. పలుచోట్ల ఏకగ్రీవాలు జరగడం, మరికొన్ని చోట్ల నామినేషన్లు కూడా వేయలేని పరిస్థితులు ఉండటం ఏమిటి? అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్నల్లో హేతుబద్ధత లేకపోలేదు. అయితే ఐదేళ్ల క్రితం ఏం జరిగిందో ఒక్కసారి గుర్తుచేసుకుందాం. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన స్థానిక ఎన్నికల సందర్భంగా అక్రమాలు జరిగాయని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ శోకాలు పెట్టింది. సీన్ కట్ చేస్తే, ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని జగన్‌రెడ్డి ఏడుపులు పెడబొబ్బలు పెడుతున్నారు. ఐదేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో నామినేషన్లు కూడా వేయలేకపోయామని, భయపెట్టి ఏకగ్రీవాలు చేసుకున్నారని చంద్రబాబు ఆరోపించగా, ఇప్పుడు జగన్‌రెడ్డి అవే ఆరోపణలు చేస్తున్నారు. 'అప్పుడు సొంత నియోజకవర్గం కుప్పంలోనే చంద్రబాబుకు దిక్కు లేదు. అక్కడ పంచాయతీలు, మున్సిపాలిటీలను బాబు గెలిపించుకోలేకపోయారు. ప్రజలు ఆయనను పూర్తిగా తిరస్కరించారు. కుట్రలు, గొడవలు లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా జగన్ నాయకత్వాన్ని బలపరుస్తూ రికార్డు స్థాయిలో అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎడిటర్ చైతన్య

ఉన్మాది హేమంత్ కాలు తొలగించే పరిస్థితి రావచ్చు: ఆస్పత్రి సూపరింటెండెంట్

మొదటిపేజీ తరువాయి

అనంతపురం: అనంతపురం జిల్లా రాప్తాడు ఘటన (ఇుజ్ఞుఃబ అఅఎఱఎవత్) ఉన్మాది హేమంత్ ఆరోగ్యంపై వివరాలను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి వెల్లడించారు. పోలీసు కాల్పుల్లో గాయపడిన హేమంత్ ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. నిందితుడి కాళ్లకు తీసిన ఎక్స్‌రేలో బుల్లెట్లు కనిపించలేదన్నారు. కుడి కాలుకు తీవ్ర గాయమైందని.. దీంతో రక్తప్రసరణ జరగక ఆ కాలు కుళ్లిపోయిందని చెప్పారు. కాలు సగ భాగం తొలగించే పరిస్థితి రావచ్చని మల్లీశ్వరి చెప్పారు. నిందితుడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అనస్తీషియా వైద్యుడు పరిశీలిస్తున్నారన్నారు. ఎక్స్‌రే రిపోర్టు, అనస్తీషియా వైద్యుడి నివేదిక పరిశీలించాక కాలు తొలగింపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

రంపం దాడి ఉన్మాదిపై పోలీసుల కాల్పులు

రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పదోతరగతి విద్యార్థిని గోపికపై రంపంతో దాడిచేసిన ఉన్మాది హేమంత్‌పై పోలీసుల బృందం కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు అడవిలో అతడిని పట్టుకునే క్రమంలో సీఐ వెంకటేశ్‌పై నిందితుడు దాడికి యత్నించడంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినా ఎదురుదాడి చేయడంతో హేమంత్ కాళ్లపై కాల్చారు. తీవ్రంగా గాయపడిన నిందితుడిని ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో పోలీసులు అంబులెన్స్‌లో అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు.

మోదీ సర్కారును దెబ్బతీసే కుట్ర: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

విదేశీ శక్తుల ఆర్థిక సాయంతో.. కాక్రోచ్ పార్టీ, నేహా బోరా వంటి అరాచక శక్తులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తూ.. మోదీ సర్కార్‌ను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. కరీంనగర్‌లో ఈ నెల 5న నిర్వహించే మహార్యాలీకి సంబంధించి ఆదివారం కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. అరాచక శక్తుల కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికే దేశవ్యాప్తంగా 40 ప్రాంతాల్లో పెద్దఎత్తున ర్యాలీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో జరిగే పాదయాత్రలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, కరీంనగర్‌లో జరిగే ర్యాలీకి భాజపా జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రానున్నారని వెల్లడించారు. అమిత్‌షా పాదయాత్రకు సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, హైదరాబాద్ పరిధిలో నలుగురు ఎంపీలు జనసమీకరణ చేస్తున్నారని వివరించారు.

రెవెన్యూ, ఫారెస్ట్ సరిహద్దు వివాదాలకు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో భూ పరిపాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా సర్వే, సెటిల్‌మెంట్ మరియు భూ రికార్డుల శాఖ ద్వారా ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు అమలు చేస్తోందని వెల్లడించారు.

భూ రికార్డులలో పూర్తి పారదర్శకత, ఖచ్చితత్వం తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉద్ఘాటించారు.

సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పట్టుదలతో పనిచేసి దశాబ్దాల నాటి భూ వివాదాలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని మంత్రి సూచించారు. ఈ సర్వేకు క్షేత్రస్థాయిలో రైతులు, ప్రజలు సహకరించాలని సూచించారు. జిల్లా, మండల స్థాయిలో రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో కమిటీలను ఏర్పాటు చేసి ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమీషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పీసీసీఎఫ్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మురసు తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

అర్నబ్ తుపాను సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రం పూర్తిగా కోలుకోకముందే మరో తుపాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో మురసు తుపానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ముఖ్యంగా నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం, బాపట్ల, కృష్ణా జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆయా జిల్లాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మురసు తుపాను నేపథ్యంలో తన పరిధిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేస్తూ పోలీస్, రెవెన్యూ, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం చేసుకుని సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సమీక్షలో అధికారులు తుపాను కదలికలు, వాతావరణ పరిస్థితులను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. తొలుత బాపట్ల, మచిలీపట్నం మధ్య తీరం దాటుతుందని అంచనా వేసిన మురసు తుపాను ప్రస్తుతం దిశ మార్చుకుని నెల్లూరుకు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, తిరుపతి, మార్కాపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయని వివరించారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం మధ్యాహ్నం తుపాను తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని చెప్పారు. అత్యంత భారీ వర్షాలతో ఆకస్మిక వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఆరు ఎన్డీఆర్ఎఫ్, ఏడు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు

తుపాను ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. వర్షాల కారణంగా గ్రామీణ రహదారులు దెబ్బతిన్నా, కల్వర్టులు కొట్టుకుపోయినా వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెట్లు కూలిన సందర్భాల్లో తక్షణమే తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని తెలిపారు. ప్రమాదకరమైన రహదారులు, లోలెవల్ కాజ్‌వేల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వాగులు, వంకల్లో నీటి ప్రవాహాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఉద్ధృతంగా ప్రవహించే ప్రాంతాల వద్దకు ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పారిశుధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడంతో పాటు వర్షాలు తగ్గిన వెంటనే బ్లీచింగ్, క్లోరినేషన్ నిర్వహించేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

విద్యుత్, వైద్య సేవలకు అంతరాయం కలగొద్దు

తుపాను గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు పెద్ద సంఖ్యలో నేలకొరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పవన్ కళ్యాణ్ సూచించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో వీలైనంత త్వరగా పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు అవసరమైన సిబ్బంది, సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్య శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు

తుపాను ప్రభావం పూర్తిగా తగ్గి అధికారులు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తీర ప్రాంత ప్రజలు బీచ్‌ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో పంట నష్టం తగ్గించేందుకు రైతులకు ముందస్తు సూచనలు చేయాలని, పంటలు నీట మునిగిన ప్రాంతాల్లో వర్షపు నీటిని వెంటనే బయటకు మళ్లించే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

అర్నబ్ తుపాను సమయంలో ఎదురైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మురసు తుపానును కూడా సమర్థంగా ఎదుర్కోవాలని పవన్ కళ్యాణ్ తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే హెచ్చరికలను ఎప్పటికప్పుడు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు చేరవేయాలని, ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు. తుపాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు ప్రజలు సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 14 నెలల చిన్నారి మృతి

మొదటిపేజీ తరువాయి



నిజాంపేట: బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యశస్విని యోగిత (14 నెలలు) అనే చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. వైద్యుల నిర్లక్ష్యంతోనే చిన్నారి మృతి చెందిందని ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట నిరసనకు దిగారు. వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా మాచవరం మండలానికి చెందిన అరుణ్‌కుమార్, ప్రసన్న దంపతుల ఏకైక కుమార్తె యోగిత. అరుణ్ ఉద్యోగ రీత్యా ఖతార్‌లో ఉంటున్నారు.

కాగా, బాచుపల్లి పరిధిలోని జీపీఆర్ లే అవుట్‌లో నివాసం ఉంటున్న తన సోదరుడు ప్రవీణ్ ఇంటికి.. ఆదివారం ప్రసన్న తన కుమార్తెతో కలిసి వచ్చారు. అదే రోజు రాత్రి ఇంట్లోని పెంపుడు కుక్కతో ఆడుకుంటుండగా చిన్నారి కిందపడింది. దీంతో కుటుంబసభ్యులు చిన్నారిని బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. శస్త్ర చికిత్స చేసిన వైద్యులు.. సోమవారం ఉదయం చిన్నారి మృతి చెందినట్లు వెల్లడించారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే చిన్నారి మృతి చెందిందని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు.

హైదరాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మహా పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ కుట్రలను భగ్నం చేద్దాం: అమిత్ షా

హైదరాబాద్‌లో పాదయాత్ర వేళ అమిత్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్నికల్లో వరుస ఓటములతో కాంగ్రెస్ పార్టీ కుదేలైందని, ఇప్పుడు అరాచకాలు చేసైనా అధికారంలోకి రావాలని చూస్తోందని విమర్శించారు. " ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసైనా.. అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. కాంగ్రెస్ కుట్రలను భగ్నం చేసి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇవాళ హైదరాబాద్‌లో యాత్ర చేపడుతున్నా. ' ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం' అని అమిత్ షా ఎక్స్‌లో పోస్టు చేశారు.సాయంత్రం 4 గంటల తర్వాత నిజాం కళాశాల మైదానం ముందున్న బాబూ జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నుంచి ప్రారంభం కానున్న మహా పాదయాత్రలో అమిత్‌షా పాల్గొననున్నారు. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్, విపక్షాలు దిల్లీలో ఆదివారం సర్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీకి దీటుగా హైదరాబాద్‌లో అమిత్‌షా పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని భాజపా ఏర్పాట్లు చేసింది.

దీపావళి వేళ..

దిల్లీలో గ్రీన్ క్రాకర్స్‌కు 'సుప్రీం' అనుమతి

మొదటిపేజీ తరువాయి

దీపావళి పండగ నేపథ్యంలో దిల్లీ- ఎన్‌సీఆర్ పరిధిలో గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. నవంబర్ 7, 8వ తేదీల్లో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చేందుకు అనుమతించాలని అధికారులను ఆదేశించింది. ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు, వృద్ధాశ్రమాలు, నోటిఫైడ్ సైలెన్స్ జోన్లకు 300 మీటర్ల పరిధిలో టపాసులు కాల్చొద్దని స్పష్టం చేసింది. బాణసంచా పరిశ్రమలకు గ్రీన్ క్రాకర్ల (+తీవవఅ ళీఅతీవషఠీఱఎవతీం) తయారీకి మాత్రమే అనుమతి ఉందని పేర్కొంది.

బేరియం కలిగిన బాణసంచా వాడకం, జూ×=-చీజుజు=× ఆమోదించని గ్రీన్ క్రాకర్లకు అనుమతి లేదని జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ పి.బి.వరాలే ధర్మాసనం పునరుద్ఘాటించింది. అదేవిధంగా దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అక్రమ, కాలుష్యకారక టపాసుల దిగుమతులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. గతంలో విధించినట్లుగానే.. దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో టపాసులపై పూర్తి నిషేధాన్ని నవంబర్ 9 నుంచి తిరిగి అమలు చేయాలని అక్టోబర్ 29 నాటి తమ ఉత్తర్వుల్లో పేర్కొంది. సోమవారం ఈ ఉత్తర్వులు అందుబాటులోకి వచ్చాయి.

నౌకాదళానికి ఎనిమిది అత్యాధునిక యుద్ధనౌకలు

మొదటిపేజీ తరువాయి

భారత నౌకాదళం సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఎనిమిది నెక్స్ట్ జనరేషన్ కార్వెట్ల కొనుగోలుకు రక్షణ మంత్రిత్వ శాఖ కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. మొత్తం రూ.53,866.50 కోట్ల విలువైన ఈ ఒప్పందాలను గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్ (జీఆర్ఎస్ఈ), గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ (జీఎస్ఎల్)తో సోమవారం న్యూఢిల్లీలోని కర్తవ్య భవన్--2లో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో కుదుర్చుకున్నారు.ఒప్పందాల ప్రకారం జీఆర్ఎస్ఈ ఐదు కార్వెట్లను, జీఎస్ఎల్ మిగిలిన మూడు నౌకలను నిర్మించనున్నాయి. భారత నౌకాదళం స్వదేశీంగా రూపకల్పన చేసిన నౌకలను పోటీ ప్రక్రియ ద్వారా ఎంపికైన రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు నిర్మించనున్న తొలి ప్రాజెక్టు ఇదే. స్వదేశీ యుద్ధనౌకల రూపకల్పన, నిర్మాణ సామర్థ్యాల్లో ఈ ప్రాజెక్టు ముఖ్యమైన మైలురాయిగా నిలవనుంది.ఈ కొత్త తరం కార్వెట్లలో అత్యాధునిక క్షిపణులు, ఆయుధాలు, సెన్సర్ వ్యవస్థలను అమర్చనున్నారు. గగనతలం, సముద్ర ఉపరితలం, నీటి అడుగున ఎదురయ్యే ముప్పులను ఎదుర్కొనేలా వీటిని తీర్చిదిద్దనున్నారు. సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ, శత్రు నౌకలు, జలాంతర్గాములకు వ్యతిరేకంగా యుద్ధ కార్యకలాపాలు, తీరప్రాంత రక్షణలో ఇవి కీలకంగా వ్యవహరించనున్నాయి. తీర సమీప సముద్ర జలాల్లో పోరాట కార్యకలాపాలు, గస్తీ, నిఘా విధులను కూడా నిర్వహించనున్నాయి.ఈ ప్రాజెక్టు దేశీయ నౌకా నిర్మాణ రంగానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందించనుంది. రక్షణ రంగ ప్రభుత్వ సంస్థలు, ప్రైవేటు షిప్‌యార్డులు, భారతీయ పారిశ్రామిక భాగస్వాములు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మధ్య సహకారం మరింత బలోపేతం కానుంది.వచ్చే పదేళ్లలో నౌకల నిర్మాణం ద్వారా షిప్‌యార్డుల్లో సుమారు 72 లక్షల పనిదినాలు, అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలలో మరో 460 లక్షల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. దేశీయంగా తయారైన సామగ్రి, పరికరాలు, స్వదేశీ సాంకేతికత, భారతీయ నిపుణుల నైపుణ్యాలకు ఈ ప్రాజెక్టులో ప్రాధాన్యం ఇవ్వనున్నారు.రక్షణ ఉత్పత్తిలో స్వావలంబన సాధించేందుకు ఈ ఒప్పందాలు మరో కీలక అడుగుగా నిలవనున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు ఈ ప్రాజెక్టు మరింత బలం చేకూర్చనుంది.

మురసు తుఫానును సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

కోస్తాంధ్ర తీరానికి అత్యంత సమీపంగా ఉన్న మురసు తుఫాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. తుఫాను సన్నద్ధత, సహాయక చర్యలు, విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ, నీటి నిర్వహణపై రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) నుంచి అధికారులు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తుఫాను ప్రభావంపై అంచనాలను ముఖ్యమంత్రికి వివరించారు. దక్షిణ కోస్తాంధ్ర నుంచి దిగువ జిల్లాలతో పాటు రాయలసీమ ప్రాంతాల్లోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల పరిధిలో వర్షాలు కురిసే అవకాశముండటంతో వరద ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. ఈ రెండు ప్రాజెక్టుల పరిధిలోకి సుమారు 13 నుంచి 15 టీఎంసీల వరకు నీటి ప్రవాహాలు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసినట్లు వెల్లడించారు.

గతంలో అర్నబ్ తుఫాను కారణంగా జరిగిన విధ్వంసం నుంచి చాలా ప్రాంతాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుకున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అయితే మరో తుఫాను ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అప్రమత్తతను ఏమాత్రం తగ్గించకుండా మురసు తుఫాను ప్రభావాన్ని కూడా సమర్థంగా ఎదుర్కోవాలని స్పష్టం చేశారు. అర్నబ్ తుఫానుతో పోలిస్తే మురసు తుఫాను ప్రభావం తక్కువగానే ఉండే అవకాశం ఉందని అధికారులు వివరించారు. అర్నబ్ తుఫాను సమయంలో శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు 31 వేల విద్యుత్ స్తంభాలను క్షేత్రస్థాయికి పంపించినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం మురసు తుఫాను గాలుల ప్రభావంతో దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో సుమారు 8 వేల విద్యుత్ స్తంభాల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంచనా వేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేలా విద్యుత్ శాఖ సిబ్బంది, అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని సీఎం సూచించారు. మరోవైపు తుఫాను వర్షాలను సమర్థంగా వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. గుంటూరు, బాపట్ల, పల

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 03, 2026

శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలి: జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

దుర్గం చెరువు ఎస్టీపీ, గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్‌ను పరిశీలించిన ఎండీ
గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచాలి
నిర్మాణ పనులు,
గార్డెనింగ్‌కు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలి
ప్రతి ఎస్టీపీ వద్ద నీటి నాణ్యత వివరాలతో ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలి
మైండ్‌స్పేస్, రహేజా సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం
ట్యాంకర్ల బుకింగ్ నుంచి డెలివరీ వరకు ప్రత్యేక మొబైల్ యాప్ వినియోగం తప్పనిసరి



హైదరాబాదు నవంబర్ 2 జన తెలంగాణ

మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో (ఎస్టీపీలు) శుద్ధి చేసిన నీటిని తాగునీటి యేతర అవసరాలకు విస్తృతంగా వినియోగించేలా చర్యలు చేపట్టాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం దుర్గం చెరువు ఎస్టీపీని సందర్శించిన ఆయన శుద్ధి ప్రక్రియ, నీటి నాణ్యతతో పాటు గ్రీన్ వాటర్ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ కార్యకలాపాలను పరిశీలించారు. ట్యాంకర్ల ఫిల్లింగ్, సరఫరా, నిర్వహణ తీరును సమీక్షించారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచి, శుద్ధి చేసిన నీటి వినియోగాన్ని మరింత విస్తృతం చేయాలని సూచించారు.

నిర్మాణ పనులకు గ్రీన్ వాటర్ వినియోగించాలి:

అనంతరం జలమండలి అధికారులు, మైండ్‌స్పేస్, రహేజా గ్రూప్ ప్రతినిధులతో ఎండీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయా సంస్థల నిర్మాణ పనులు, గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ తదితర తాగేతర అవసరాలకు మంచినీటికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సూచించారు. ఇందుకు అవసరమైన గ్రీన్ వాటర్ సరఫరా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 51లోని జలమండలి జలసంరక్షణ థీమ్ పార్కు గార్డెనింగ్ అవసరాలకు శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలన్నారు.

ప్రతి ఎస్టీపీ వద్ద నీటి నాణ్యత డిస్‌ప్లే బోర్డులు:

జలమండలి ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఎండీ ఆదేశించారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ (చీ+ు) నిర్దేశించిన వర్తించే ప్రమాణాలకు అనుగుణంగా శుద్ధి జరుగుతోందా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఎస్టీపీ వద్ద ఎల్ఈడీ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేసి, బీఓడీ (దీూణ), సీఓడీ (జూణ), టీఎస్ఎస్ (ూూ), పీహెచ్ (జూ౧) వంటి కీలక పారామీటర్ల వాస్తవ విలువలతో పాటు నిర్దేశిత ప్రమాణాలను ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని సూచించారు. తద్వారా వినియోగదారుల్లో నీటి నాణ్యతపై నమ్మకాన్ని పెంపొందించవచ్చన్నారు.

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పులు పెంచాలి:

జలమండలి 37వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన గ్రీన్ వాటర్ ట్యాంకర్ల కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని ఎండీ సూచించారు. మూడు రీజియన్ల పరిధిలోని ఎస్టీపీల నుంచి శుద్ధి చేసిన నీటిని నిర్మాణ సంస్థలు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు, ఇతర బల్క్ వాటర్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ట్రిప్పుల సంఖ్యను పెంచడంతో పాటు, ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.

తాగునీటిని తాగునీటి అవసరాలకే వినియోగించి, ఇతర అవసరాలకు శుద్ధి చేసిన నీటిని ఉపయోగించడం ద్వారా మంచినీటి వనరులను సంరక్షించుకోవచ్చని పేర్కొన్నారు. గ్రీన్ వాటర్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ముందుకు రావాలని కోరారు.

ట్యాంకర్ల నిర్వహణకు ప్రత్యేక మొబైల్ యాప్:

గ్రీన్ వాటర్ ట్యాంకర్ల బుకింగ్, కేటాయింపు, ఫిల్లింగ్, డెలివరీ ప్రక్రియలను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా నిర్వహిస్తున్నట్లు ఎండీ తెలిపారు. సంబంధిత డైరెక్టర్లు, మేనేజర్లు, ఆపరేటర్లు, ఫిల్లింగ్ స్టేషన్ ఇన్‌చార్జులు, ట్యాంకర్ డ్రైవర్లు తప్పనిసరిగా యాప్‌ను వినియోగించాలని ఆదేశించారు. బుకింగ్ నుంచి డెలివరీ వరకు ప్రతి దశ వివరాలను ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ట్యాంకర్ల సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి సైబరాబాద్ రీజియన్ ఈడి సంతోష్, సీజియం పద్మజతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీ సదస్సును తెలంగాణ ప్రగతికి, పెట్టుబడుల ఆకర్షణకు వేదికగా మలచాలి

తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని ప్రపంచానికి చాటేలా 85వ ఐఆర్‌సీ సదస్సు నిర్వహించాలి
19న ఉదయం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఘన ప్రారంభోత్సవం
ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు ప్రీ-సమ్మిట్‌గా ఐఆర్‌సీ ప్రత్యేకంగా "తెలంగాణ పెవిలియన్" ఏర్పాటు చేయాలి..
దేశంలోని ప్రధాన నగరాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలి
హ్యామ్ రోడ్లు, టిమ్స్ ఆస్పత్రుల పనులు వేగవంతం చేయాలి.. ఈ ఏడాదిలోనే ఆల్వాల్ టిమ్స్, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల ప్రారంభానికి సిద్ధం చేయాలి
అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సుమారు మూడున్నర గంటల పాటు రోడ్లు భవనాలు శాఖ,X=జ ఏర్పాట్ల పై సుదీర్ఘ సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 2 జన తెలంగాణ

రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సుమారు మూడున్నర గంటల పాటు సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్ ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అలాగే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి,నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు సంబంధించిన ప్రతి ప్రాజెక్టును అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.

తెలంగాణ ప్రగతికి ప్రపంచ వేదికగా 85వ ఐఆర్‌సీ సదస్సు

ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (X=జ) గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించగా, మంత్రి పలు కీలక సూచనలు చేశారు.

కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సును ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల రోడ్లు, భవనాల శాఖ మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, అంతర్జాతీయ డెలిగేట్లు, ఇంజనీరింగ్ రంగ నిపుణులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

తెలంగాణకు దక్కిన ఈ ప్రతిష్టాత్మక అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఐఆర్‌సీని కేవలం సాంకేతిక సదస్సుకే పరిమితం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను దేశ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే వేదికగా మలచాలని మంత్రి సూచించారు. రహదారుల అభివృద్ధి, ఆధునిక నిర్మాణ సాంకేతికత, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ సాధిస్తున్న పురోగతిని ప్రతినిధులకు వివరించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

తెలంగాణ సంస్కృతి, అభివృద్ధిని చాటేలా ప్రత్యేక 'తెలంగాణ పెవిలియన్'

ఐఆర్‌సీ సదస్సుకు హాజరయ్యే అతిథులకు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, పర్యాటక ప్రాంతాలను పరిచయం చేసేలా హైటెక్స్ ప్రాంగణంలో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లతో పాటు ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, పెట్టుబడుల అవకాశాలను కూడా ఈ పెవిలియన్‌లో ప్రదర్శించాలని సూచించారు.

నాలుగు రోజుల పాటు జరిగే సదస్సులో ప్రతిరోజూ తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక కళా ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజూ కనీసం గంట పాటు తెలంగాణ కళాకారుల ప్రదర్శనలు ఉండేలా చూడాలని, అతిథులకు రాష్ట్ర ప్రత్యేకతను గుర్తు చేసేలా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే జ్ఞాపికలు అందించాలని సూచించారు. సదస్సులో జరిగే ముఖ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రత్యక్ష ప్రసారం చేసేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అంతేకాకుండా, పర్యాటక శాఖ సమన్వయంతో సదస్సుకు వచ్చే అతిథులు తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక వైభవాన్ని అతిథులకు పరిచయం చేసేలా పర్యటన కార్యక్రమాలను రూపొందించాలని ఆదేశించారు.

హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరులో విస్తృత ప్రచారం

ఐఆర్‌సీ సదస్సుపై దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ విమానాశ్రయం, మెట్రో స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర ప్రధాన ప్రజా రవాణా కేంద్రాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు, ప్రత్యేక విజువల్ ప్రకటనలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అదేవిధంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లోని విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్లలోనూ ఐఆర్‌సీ సదస్సుతో పాటు తెలంగాణ అభివృద్ధిని పరిచయం చేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగించుకొని సదస్సుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు.

'ఇన్వెస్ట్ తెలంగాణ'కు ప్రీ-సమ్మిట్‌గా ఐఆర్‌సీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రీ-సమ్మిట్‌గా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.

ఐఆర్‌సీకి హాజరయ్యే కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, రవాణా సదుపాయాలు, భవిష్యత్ ప్రాజెక్టులను వారికి పరిచయం చేయాలని తెలిపారు.

ఐఆర్‌సీకి వచ్చే ప్రతి ప్రతినిధికి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూల పరిస్థితులపై అవగాహన కల్పించాలని, ఈ వేదిక ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

తెలంగాణ ఆతిథ్యానికి ప్రతిబింబంగా ఏర్పాట్లు ఉండాలి

వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే మంత్రులు, ఐఏఎస్ అధికారులు, ఇంజనీరింగ్ నిపుణులు, అంతర్జాతీయ ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి, రవాణా, ఆహారం, భద్రత, ఆతిథ్య ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని మంత్రి ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి,

సంప్రదాయాలు ఉట్టిపడేలా స్వాగత కార్యక్రమాలు నిర్వహించాలని, అతిథులకు రాష్ట్ర ఆతిథ్య ప్రత్యేకత తెలిసేలా ప్రతి ఏర్పాటును రూపొందించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఐఆర్‌సీ సదస్సు విజయవంతం కావడం కేవలం ఆర్ అండ్ బీ శాఖకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టతో పాటు భవిష్యత్ పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన కీలకమైన అవకాశమని మంత్రి పేర్కొన్నారు. దేశ, అంతర్జాతీయ స్థాయి ప్రతినిధులు తెలంగాణ నుంచి మంచి అనుభూతితో తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని, ఈ సదస్సు ద్వారా తెలంగాణ అభివృద్ధి, సంస్కృతి, పెట్టుబడుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

85వ X=జ వేదికగా రాష్ట్ర రోడ్ నెట్వర్క్, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన పలు కీలక ప్రకటనలు ఉంటాయని..ఇది తెలంగాణ అభివృద్ధిలో కీలక మైలు రాయిగా నిలవనుందని మంత్రి కోమటి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు

ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, స్పెషల్ సెక్రటరీ గంగాధర్, మోర్త్ (వీశీ౧౧) రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, ఎన్‌హెచ్ఏఐ రీజినల్ ఆఫీసర్ శివశంకర్, ఆర్ అండ్ బీ చీఫ్ ఇంజనీర్లు లింగారెడ్డి (అడ్మిన్), బి.వి.రావు, వసంత్ నాయక్, ధర్మారెడ్డి, నర్సింగ్‌రావు, రాజేందర్, రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు,పలువురు పాల్గొన్నారు.

ూX యుగంలో డేటా సెంటర్లకు నిరంతర, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అత్యంత కీలకం



హైదరాబాద్ నవంబర్ :02 జన తెలంగాణ

ప్రభుత్వ డేటా సెంటర్ లీడర్‌షిప్ రోడ్‌షోలో ప్యానెల్ చర్చలో పాల్గొన్న ు+ూాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ×ూూ

కృత్రిమ మేధ (ూX), క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వినియోగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, డేటా సెంటర్లకు నిరంతరాయమైన, విశ్వసనీయ విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని నిపుణులు అభిప్రాయపడ్డారు.

హైదరాబాద్‌లోని ది లీలా హోటల్‌లో ఎక్స్‌ప్రెస్ కంప్యూటర్ (ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్), ష్నైడర్ ఎలక్ట్రిక్, చీఎ×ణ×ూూ సంయుక్త సహకారంతో నిర్వహించిన ప్రభుత్వ డేటా సెంటర్ లీడర్‌షిప్ రోడ్‌షో'లో తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ు+ూాణజూ) చైర్మన్ డ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ×ూూ పాల్గొన్నారు.

'ూX యుగంలో డేటా సెంటర్లు: భారత డిజిటల్ భవిష్యత్తుకు మౌలిక సదుపాయాల నిర్మాణం' అనే అంశంపై నిర్వహించిన ప్యానెల్ చర్చలో ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారు. డిజిటల్ మౌలిక సదుపాయాల విస్తరణకు అవసరమైన విద్యుత్ సరఫరా, మౌలిక సదుపాయాల సామర్థ్యం, విశ్వసనీయత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నెట్‌వర్క్ అభివృద్ధి వంటి అంశాలపై చర్చ జరిగింది.

తెలంగాణలో ూX పెట్టుబడులకు విశ్వసనీయ విద్యుత్ కీలకం

ూX, డేటా సెంటర్లు, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో తెలంగాణకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ు+ూాణజూ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్, ×ూూ పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. ఈ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు నిరంతరాయమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా, బలోపేతమైన విద్యుత్ మౌలిక సదుపాయాలు అవసరమని వివరించారు. ూX, డేటా సెంటర్ల అభివృద్ధికి అవసరమైన విద్యుత్ మౌలిక సదుపాయాలను అందించేందుకు ు+ూాణజూ తరఫున సంస్థ సన్నద్ధత, నెట్‌వర్క్ బలోపేతం, విశ్వసనీయ విద్యుత్ సరఫరాకు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

ఈ ప్యానెల్ చర్చలో +నవీజ అదనపు కమిషనర్ పి. ఉదయ్ కుమార్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ జనరల్ మేనేజర్ కమోడోర్ నీరజ్ ఉదయ్, ఎూవీ (రిటైర్డ్), సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ (×ు) మయాంక్ సింగ్, ష్నైడర్ ఎలక్ట్రిక్ హెడ్ ఆఫ్ టెక్నాలజీస్ (డేటా సెంటర్) అభిషేక్ శర్మ పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ప్రభుత్వ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో విద్యుత్ పంపిణీ సంస్థలు, సాంకేతిక సంస్థలు, ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం ప్రాధాన్యతను చర్చించేందుకు వేదికగా నిలిచింది.

రేపు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం

ు+ూాణజూ పరిధిలోని అన్ని కార్యాలయాల్లో వినియోగదారులతో ప్రత్యేక సమావేశాలు
వినియోగదారుల హక్కులు, సేవల కాలపరిమితులు, ఫిర్యాదుల పరిష్కార విధానంపై అవగాహన
2026-27 వినియోగదారుల చార్టర్‌ను వివరించనున్న అధికారులు

హైదరాబాద్ నవంబర్ 2 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (ు+జు=జ) వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ు+ూాణజూ) తన పరిధిలోని అన్ని కార్యాలయాల్లో మంగళవారం , నవంబర్ 3న విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించనుంది.ఈ సందర్భంగా సంస్థ పరిధిలోని జోనల్ కార్యాలయాల నుంచి సబ్ డివిజన్ కార్యాలయాల వరకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అన్ని విభాగాల అధికారులకు సీఎండీ జితేష్ వి. పాటిల్, ×ూూ ఆదేశాలు జారీ చేశారు.

విద్యుత్ వినియోగదారులకు సంస్థ అందిస్తున్న సేవలు, వారి హక్కులు, బాధ్యతలు, విద్యుత్ నియంత్రణ మండలి జారీ చేసిన మార్గదర్శకాలు, ఆదేశాలపై ఈ సమావేశాల్లో అవగాహన కల్పించనున్నారు. ఇందులో భాగంగా ు+ూాణజూ విడుదల చేసిన 2026-27 వినియోగదారుల చార్టర్ లోని ముఖ్యమైన అంశాలను వివరించనున్నారు.సేవల కాలపరిమితులు, పరిహారంపై అవగాహనవిద్యుత్ సరఫరా అంతరాయాలు, ఫ్యూజ్ ఆఫ్ ఫిర్యాదులు, ట్రాన్స్‌ఫార్మర్ వైఫల్యాలు, బిల్లింగ్ సమస్యలు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ వంటి సేవలకు నిర్దేశించిన కాలపరిమితులను వినియోగదారులకు తెలియజేయనున్నారు. నిర్ణీత సమయంలో సేవలు అందించడంలో జాప్యం జరిగితే, నిబంధనల ప్రకారం వినియోగదారులకు అందించే పరిహారం గురించి కూడా వివరించనున్నారు.అలాగే వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (జ+=ఖీ), విద్యుత్ అంబుడ్స్‌మన్‌ను సంప్రదించే విధానం, ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న మార్గాలు, పౌర సేవా పత్రం (జఱ్ఱఓవఅ జష్ట్రుతీవతీ) వివరాలను తెలియజేస్తారు. వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ వినియోగం, విద్యుత్ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.ఫిర్యాదుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లువినియోగదారుల నుంచి నేరుగా ఫిర్యాదులు, వినతులు స్వీకరించేందుకు విద్యుత్ సెక్షన్ కార్యాలయాలు, విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో విద్యుత్ రెవెన్యూ అధికారులు కూడా పాల్గొని వినియోగదారుల సమస్యలను స్వీకరించడంతో పాటు, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టనున్నారు.

విద్యుత్ ఫిర్యాదుల కోసం అందుబాటులో ఉన్న 1912 టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్, ఆన్‌లైన్ సేవలు, ఇతర ఫిర్యాదుల పరిష్కార మార్గాలపై కూడా అవగాహన కల్పించనున్నారు.సమావేశాల్లో పాల్గొనాలని వినియోగదారులకు విజ్ఞప్తివిద్యుత్ వినియోగదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఈ సమావేశాల్లో పాల్గొని తమ సమస్యలు, అభిప్రాయాలు, విలువైన సూచనలు తెలియజేయాలని సీఎండీ జితేష్ వి. పాటిల్ కోరారు. వినియోగదారులకు మెరుగైన, పారదర్శకమైన విద్యుత్ సేవలు అందించేందుకు ఈ సమావేశాలు ఉపయోగపడతాయని, అందరూ భాగస్వాములై విద్యుత్ వినియోగదారుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్ (ఎూ+)లో జీహెచ్ఎంసీ క్రీడా పోటీలు 2026 ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 2,
జన తెలంగాణ

2026: జీహెచ్ఎంసీ ఉద్యోగులు మరియు సిబ్బంది కోసం నిర్వహించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) క్రీడా పోటీలు 2026ను, జీహెచ్ఎంసీ కమిషనర్ గారు, అదనపు కమిషనర్ (క్రీడలు), అదనపు కమిషనర్ (రెవెన్యూ మరియు ఎన్నికలు), అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (విజిలెన్స్) మరియు డిప్యూటీ కమిషనర్ల సమక్షంలో ఈరోజు చాదర్‌ఘాట్‌లోని విక్టరీ ప్లేగ్రౌండ్ (ఎూ+)లో ప్రారంభించారు.



2026 నవంబర్ 2 నుండి నవంబర్ 6 వరకు పురుషులకు, మహిళలకు వేర్వేరుగా నిర్వహించబడే 11 క్రీడా కార్యక్రమాలలో పాల్గొనడానికి మొత్తం 400 మంది ఉద్యోగులు మరియు సిబ్బంది నమోదు చేసుకున్నారు.

ఐదు రోజుల పాటు జరిగే ఈ క్రీడా సమావేశాలలో భాగంగా, నవంబర్ 2 నుండి 6 వరకు నాగోల్‌లోని డీఆర్ఎఫ్ క్రికెట్ గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించబడతాయి. నవంబర్ 3న ఆరామ్‌ఘర్‌లోని కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి. మిగిలిన క్రీడా కార్యక్రమాలు నవంబర్ 4 నుండి 6 వరకు చాదర్‌ఘాట్‌లోని వీపీజీలో జరుగుతాయి.

పాల్గొన్నవారిని ఉద్దేశించి జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ, ఉద్యోగులు మరియు సిబ్బంది అందరూ ఈ క్రీడా సమావేశాలలో చురుకుగా పాల్గొని, క్రీడలను వారి దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవాలని ప్రోత్సహించారు. క్రీడలు మరియు శారీరక కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా ఉద్యోగులు మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, ఫిట్‌నెస్‌ను మెరుగుపరచుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి మరియు పనిలో వారి మొత్తం సామర్థ్యాన్ని, ఉత్పాదకతను పెంచుకోవడానికి సహాయపడుతుందని ఆయన నొక్కి చెప్పారు. జీహెచ్ఎంసీ మైదానాలను అభివృద్ధి చేసి, క్రీడా కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

పాల్గొంటున్న వారందరికీ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తూ, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మీట్ 2026ను ఘనవిజయంగా నిలిపేందుకు ఉత్సాహంతో, జట్టు స్ఫూర్తితో, క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 03, 2026

కేటీఆర్ ఆదిలాబాద్ పర్యటనలో గోబెల్స్ ప్రచారం

వేముల వీరేశం, ప్రభుత్వ విప్

హైదరాబాదు నవంబర్ 2 జన తెలంగాణ

కేటీఆర్ ఆదిలాబాద్ పర్యటనలో గోబెల్స్ ప్రచారం చేశారనీ మండిపడ్డారు

ఆదిలాబాద్‌లో అనేక అబద్ధాలు చెప్పాడు.

పదేళ్లు అధికారంలో ఉండి ఆదిలాబాద్ రైతులను నిండా ముంచిన రైతు వ్యతిరేక పార్టీ నాయకుడు కేటీఆర్ అని

అధికారంలో ఉన్నప్పుడు నియంతృత్వం, నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, థర్డ్ డిగ్రీలు వీళ్ల చరిత్ర.

పదేళ్లు అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకున్న దోపిడీ దొంగలు వీళ్లు.

కాళోజీ సూక్తి బీఆర్ఎస్ వాళ్లకు వర్తిస్తుందనీ గుర్తు చేశారు

దొర ఏంది, దొరతనం ఏంది అని పాడింది గూడ అంజయ్య. అని

కేటీఆర్ వేషం, భాష మార్చినంత మాత్రాన తెలంగాణ ప్రజలు క్షమించరు.

మారాల్సింది కేటీఆర్ మైండ్ సెట్, మనసు. అని పేర్కొన్నారు

లేచిన దగ్గర నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఏడవడమే బీఆర్ఎస్ నేతల పని.

గడ్డం, మీసం పెంచితే రేవంత్ రెడ్డిలా అవుతానని అనుకుంటే పొరపాటు. అని

కేటీఆర్ స్వభావం మారలేదు.. తెలంగాణను ఆయన విశ్వసించరు.

పదేళ్లు ఆదిలాబాద్‌కు ఏం చేశారు..?

ప్రాణహిత చేవెళ్లను పూర్తి చేస్తే ఆదిలాబాద్‌లో గ్రావిటీతో రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉండేది.

కాసుల కక్కుర్తి కోసం కాళేశ్వరం నిర్మించి ఆదిలాబాద్‌కు అన్యాయం చేశారు.

కేటీఆర్ మాటలు విని ఆదిలాబాద్ ప్రజలు నవ్వుకుంటున్నారనీ తెలిపారు

గర్జన కాదు తర్జన భర్జన అని మీ చెల్లె కవితనే చెబుతోంది

బీఆర్ఎస్‌కు మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదు..

తెలంగాణలో బతికి బట్టకట్టేది లేదు.. ప్రజలు బండకేసి కొట్టారనీ గుర్తు చేశారు

మా సీఎం పైన అవాకులు, చెవాకులు పేలడం ఆపు ముందు.

బీఆర్ఎస్ అకౌంట్‌లో 1500 కోట్ల రూపాయలున్నాయి..

తెలంగాణ రైతులపైన ప్రేమ ఉంటే ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు పెట్టాలి.

కాంగ్రెస్ తెచ్చిన కరువు అని కేటీఆర్ నోరు తెరిస్తే తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు.

మీ నాన్న కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురా.. కరువుపైన, ఎల్‌నినో పైన చర్చకు సిద్ధం. అని పేర్కొన్నారు

బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నాయకుడిగా కరువుపైన కేసీఆర్ మాట్లాడరా..?

తెలంగాణ సమాజాన్ని దివాళా తీయించిన దివానా గాళ్లు మీరు కాదా..?

తెలంగాణను కోటి ఎకరాల మాగాణి ఎక్కడ చేశారు..?

ఏం మాట్లాడినా ప్రజలు వింటారన్న భ్రమల్లో కేటీఆర్ ఇంకా ఉన్నాడు.

భ్రమల్లో బతుకుతున్నాడు.. చివరికి మిగిలేది మీకు భ్రమే.

బీఆర్ఎస్ ఇక ముందు తెలంగాణ గడ్డపైన బతికి బట్టకట్టదనీ జోస్యం చెప్పారు

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి అవయవదానం చేసి బతికించింది బీఆర్ఎస్ పార్టీ. అని

కేటీఆర్ ఒక డ్రామా ఆర్టిస్ట్.

పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్లు గడ్డం, మీసం పెంచుకుంటే జనం నమ్మరు.

కోట్లాది రూపాయలు పెట్టి కేటీఆర్ కామెడీ షోలు చేస్తున్నాడనీ

కేటీఆర్, హరీష్ రావు అనే ఇద్దరు గోబెల్స్ బయలుదేరి నిత్యం



ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారనీ

వీళ్ల మాటలను నమ్మం, నమ్మొద్దు.

కాంగ్రెస్ జాతీయ పార్టీ.. అందుకే అవసరమైనప్పుడు మా సీఎం ఢిల్లీ వెళ్తారనీ తెలిపారు

తెలంగాణ కోసం ఏర్పాటైన బీఆర్ఎస్ పార్టీ తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాలకు ఎందుకు వెళ్లారు..?

జేబులో రూపాయి లేకుండా రాహుల్ గాంధీ దేశంలో ఎక్కడికైనా పోగలరు.. కేసీఆర్, కేటీఆర్ అలా పోగలరా..?

దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి రాహుల్ గాంధీ వచ్చారు..

దేశంలో రేవంత్ రెడ్డికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో విమర్శలు చేస్తున్నారన్నారు

గుండు సున్నా గాళ్లు మా రేవంత్ రెడ్డిపై మాట్లాడుతున్నారు.

కేసీఆర్ చేసిన ఎనిమిది లక్షల కోట్ల అప్పు వల్లనే ఇబ్బందులు తలెత్తుతున్నాయనీ

రైతుల కోసం ఇప్పటికే మా ప్రభుత్వం లక్షా డెబ్భై వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం..

కేసీఆర్‌లా రైతుబంధు ఇచ్చి వదిలేయకుండా అన్ని పథకాలను అమలు చేస్తున్నాం. అని

తెలంగాణను ఏటీఎంగా మార్చుకుని కోట్ల రూపాయలను కూడబెట్టుకున్నది కేసీఆర్ కుటుంబం.

ఒక హోటల్‌ను మూడు హోటళ్లుగా ఎలా చేయాలన్న విద్య కేటీఆర్‌కు తెలుసు.. మాకు తెలియవు ఇలాంటివి..

కాళేశ్వరం ప్రారంభించినప్పుడే బుంగలు పడ్డాయి.. 2023లో కాళేశ్వరం కుంగిపోయిందనీ ఆరోపించారు

బుంగలు పడిన వరం నిలబడుతుందో లేదో రైతులకు బాగా తెలుసు.

బాంబు పెట్టి పేల్చితే మేడిగడ్డ కిందకి కుంగిపోతుందా లేక పైకి లేచిపడుతుందా అన్న ఇంగితజ్ఞానం బీఆర్ఎస్ నాయకులకు లేదనీ

కాళేశ్వరం కూలినప్పుడు అధికారంలో ఉన్నది బీఆర్ఎస్ పార్టీయే కదా..?

మియాపూర్ భూముల నుంచి కమిషన్లు కొట్టేసి రాజకీయ పబ్బం గడపాలని కేసీఆర్ చూశాడు.

మా ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములను కాపాడి ప్రజలపరం చేస్తుంటే ఓర్వలేకపోతున్నారనీ తెలిపారు

ఆదాయాన్ని పెంచి సంపదను పేదలకు పంచుతానన్న కేసీఆర్ విధ్వంసం చేశాడు

విధ్వంసపు పునాదులపైనే మా సీఎం రేవంత్ రెడ్డి పాలన చేస్తున్నాడన్నారు

కేంద్ర మంత్రి అమిత్ షా వచ్చి రోడ్లపైన తిరుగుతున్నాడంటేనే వాళ్ల తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసమే

బీజేపీ నాయకులు భూమికి దిగి వస్తున్నారు

బీజేపీ నాయకులు పార్లమెంటును రద్దు చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలకు రావాలన్నారు

నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే

బీఆర్ఎస్‌లో నంబర్ 2 స్థానం కోసం బిల్లా రంగాలు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు

అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అని వాగుతున్నారు.. కేసీఆర్ ఎక్కడి నుంచి వచ్చాడు.. కాంగ్రెస్, టీడీపీల్లో లేరా..?

తెలంగాణ తల్లి సోనియమ్మ అని ఆమె కాళ్లు మొక్కిన చరిత్ర కేసీఆర్‌ది.

ఆంధ్రా పాలకులకంటే వంద రెట్లు ఎక్కువ దోచుకుతిన్న చరిత్ర కేసీఆర్ కుటుంబానిదనీ మండిపడ్డారు జూ

అప్పుల తెలంగాణగా మార్చినా ఆరు గ్యారెంటీల్లో చాలా వరకు అమలు చేశాం. అని

దేశంలో రైతులకు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది

రైతులకు బేడీలు వేసి నడిపించి న చరిత్ర కేసీఆర్‌ది.

ధర్నా చౌక్ ఎత్తివేసిన చరిత్ర కేసీఆర్‌ది.

మంద కృష్ణ మాదిగ లాంటి వాళ్లను అరెస్టు చేసి జైళ్లకు పంపిన చరిత్ర కేసీఆర్‌దన్నారు

140 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నిధులు లేవు

బీఆర్ఎస్ పార్టీకి 1500 కోట్ల నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి..?

దొంగ సోషల్ మీడియా పెట్టుకుని మళ్లీ గెలుస్తామని బీఆర్ఎస్ ప్రచారం చేయించుకుంటోందనీ విమర్శించారు

పార్లమెంటులో జీరో సీట్లు వచ్చిన బీఆర్ఎస్ మళ్లీ గెలుస్తుందా..?

రైస్ మిల్లర్ల పేరుతో వంద కోట్ల నిధులను కాజేశారు.

ఉండటానికి ఇళ్లు లేవని చెబుతున్న కేటీఆర్ తనకు మూడు స్టార్ హోటళ్లే ఉన్నాయని అంటున్నాడన్నారు

డొక్కు స్కూటర్లపైన తిరిగిన వాళ్లకు వందల కోట్లు ఎలా వచ్చాయి..?

ఏ విషయంపైనైనా చర్చకు సిద్ధం.. మా ఇంటికి కైనా రావడానికి సిద్ధంగా ఉన్నాం.

మీ చరిత్ర, బతుకును బయటపెడతాం. అని తెలిపారు

ఢిల్లీకి ఎందుకు పోతున్నారని బుర్రలేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నాడు

రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రంతో కొట్లాడి తీసుకువస్తున్నాం.

పొద్దున్నే లేస్తే సిగ్గులేకుండా అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు

దొంగే దొంగ అన్నట్లు బీఆర్ఎస్ నేతల తీరు ఉంది.

బీఆర్ఎస్ నేతల తీరును తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలి.

సన్నబియ్యం లాంటి పథకాలను మ్యానిఫెస్టోలో చెప్పకున్నా అమలు చేస్తాం అని పేర్కొన్నారు

కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతాం. అని

ఎల్‌నినోను దృష్టిలో ఉంచుకునే పంట మార్పిడి చేయాలని ప్రభుత్వం చెబుతోంది.. దీనిపైన కూడా తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

అబద్ధాలు చెప్పే వెధవల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ తెలిపారు

ఇప్పటికే బీఆర్ఎస్‌ను 2 వేల అడుగుల కింద ప్రజలు పాతిపెట్టారు.

మియాపూర్ భూముల విషయంలో ప్రైవేట్ పార్టీలతో లాలూచీ పడింది కేసీఆర్ ప్రభుత్వం.

ప్రతి నెలా ఒక ప్రభుత్వ భూమిని వేలం వేసింది కేసీఆర్. అని ఆరోపించారు

సువర్ణపురం కంటే పెద్ద దొంగలు బీఆర్ఎస్ నాయకులు అని బీఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా సంపాదించారు

కాంగ్రెస్ పార్టీ త్యాగాల పార్టీ.. రాముడి పేరు చెప్పుకుని బీజేపీలా అధికారంలోకి రాలేదు

అమిత్ షా పాదయాత్రను ప్రజలు నమ్మరు అని అన్నారు

రాముడి నిధులను కూడా దోచుకున్న చరిత్ర బీజేపీ నాయకులదనీ

దేశ సంపదను అమ్ముకుంటున్న చరిత్ర బీజేపీది

కాంగ్రెస్ లక్షల కోట్ల సంపదను సృష్టించింది.. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేశాం.అని తెలిపారు

ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో..

ఆక్రమ కట్టడాలను తొలగించిన హైడ్రా

మల్లారెడ్డి ఫామ్ హౌస్ ప్రహరీ కూల్చివేత



హైదరాబాద్, నవంబర్ 02: జన తెలంగాణ

ఫాక్స్ సాగర్ అభివృద్ధిని హైడ్రా చేపట్టింది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోకి వచ్చిన ఆక్రమణలను తొలగించి పునరుద్ధరణకు అడుగులు వేస్తోంది. ఆ క్రమంలో ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ కట్టడాలను హైడ్రా సోమవారం తొలగించింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఏకంగా అర కిలోమీటరు మేర బండ్ నిర్మించడాన్ని హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. ఆ బండ్‌ను హద్దుగా ఫామ్ హౌస్ నిర్మాణానికి గాను కట్టిన ప్రహరీని హైడ్రా కూల్చి వేసింది. కొన్ని చోట్ల హద్దుగా వేసిన ఇనుప కంచెను కూడా తొలగించింది. ఫాక్స్ సాగర్‌కు మరోవైపు ఎఫ్‌టీఎల్ పరిధిలో మాజీ మంత్రి మల్లారెడ్డి ఫామ్ హౌస్ ప్రహరీని కూడా హైడ్రా కూల్చివేసింది. ఎఫ్‌టీఎల్, బఫర్ పరిధిలో మట్టిని నింపి ప్రహరీ నిర్మించి.. గేటు ఏర్పాటు చేయగా.. హైడ్రా వాటిని తొలగించింది. దూలపల్లి విలేజ్లో చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో మాజీమంత్రి మల్లారెడ్డి కుటుంబీకులకు సంబంధించిన ఫామ్ హౌస్ ఉంది. సర్వే నంబరు 124లో ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధి ఉండగా..వాటిని పట్టించుకోకుండా ప్రహరీ నిర్మించి గేటు పెట్టడాన్ని హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. ఎఫ్‌టీఎల్ హద్దుల్లో ఉండడంతో ప్రహరీని తొలగించినట్లు హైడ్రా స్పష్టం చేసింది. ఇలా దాదాపు 15 ఎకరాల వరకూ ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలోకి జరిగి మల్లారెడ్డి కుటుంబీకులు ప్రహరీ నిర్మించినట్లు తేలింది. జీడిమెట్ల సర్వే నంబరు 41, 42లలో దాదాపు 20 ఎకరాల మేర ఫాక్స్ సాగర్ ఎఫ్‌టీఎల్ పరిధిలో వచ్చిన ప్రహరీని కూడా హైడ్రా తొలగించింది. తన తండ్రి దీపక్ వర్మ, పినతండ్రి ప్రశాంత్ వర్మల వారసుడిగా చెబుతూ సుప్రీం కోర్టు న్యాయవాది సౌరబ్‌రాజ్ వర్మ అడ్డుకునే ప్రయత్నం చేయగా.. ఎఫ్‌టీఎల్ హద్దులను చూపించి ప్రహరీని హైడ్రా తొలగించింది.

అక్రమ బోర్లపై కొనసాగుతున్న హైడ్రా చర్యలు

తెల్లాపూర్‌లో 7 బోర్లు, 6 వాటర్ సంపుల తొలగింపు

అక్రమంగా నీటిని తరలించే కార్యకలాపాలకు అడ్డుకట్ట

హైదరాబాద్, నవంబర్ 02: జన తెలంగాణ



అక్రమ బోర్లపై హైడ్రా చర్యలు కొనసాగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా బోర్లు వేసి భూగర్భ జలాలను తోడేసి వ్యాపారం చేస్తున్న వారిని హైడ్రా నియంత్రిస్తోంది. సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ గ్రామ పరిధిలో రెండు ప్రాంతాల్లో సోమవారం 7 బోర్లను పైపులతో సహా తొలగించి పూడ్చింది. అలాగే 6 వాటర్ సంపులను ధ్వంసం చేసింది. వాటర్ ట్యాంకులను సీజ్ చేస్తూ కేసులు బుక్ చేయించింది. భూగర్భ జలాలను కాపాడటంతో పాటు స్థానిక ప్రజలకు నీటి లభ్యతకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అనుమతులు లేని బోర్లపై హైడ్రా నిఘా కొనసాగిస్తోంది. భూగర్భ జలాలను తోడేసి.. ఇష్టానుసారం అమ్ముకునే క్రమంలో వాటర్ ట్యాంకర్లు ర్యాష్ డ్రైవింగ్‌పై పలువురు ఆందోళన చేసిన విషయం విధితమే. హైడ్రా చర్యలతో తమ ప్రాణాలకు ముప్పు తప్పిందని పలు కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల నివాసితులు హర్షం వ్యక్తం చేశారు. చెరువులు, కుంటలున్న చోట అక్రమ నీటి దందా పూర్తిగా బంద్ కావాలని పలువురు ఈ సందర్భంగా కోరారు.

సింగరేణిలోని ఐదు గనులకు జాతీయస్థాయిలో ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా

అవార్డులు స్వీకరించిన సింగరేణి సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి

చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలి..

కార్మికులకు పిలుపునిచ్చిన సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క అభినందనలు

హైదరాబాద్ నవంబర్ 02, జన తెలంగాణ



ఉత్తమ మైనింగ్ పద్ధతుల అమలు, పర్యావరణ హిత చర్యలు, కార్మికుల సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 5 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్‌ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. సోమవారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాయ్‌పూర్‌లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా.. సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ శ్రీ బుద్ధప్రకాష్ జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు.

ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో.. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కేఎన్‌టీ, ఆర్‌కే-6 ఇంక్లైన్, సత్తుపల్లి ఏరియాకు చెందిన జేవీఆర్ ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాకు చెందిన ఖైరీగూఢ ఓసీ, రామగుండం-3కి చెందిన ఆర్‌జీఓసీ-1 గనులు ఉన్నాయి.

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్‌ను ఇస్తుంది. అత్యుత్తమ స్టార్ రేటింగ్ సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను.. అందిస్తూ ఉంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుంచి వచ్చిన పరిశీలక బృందం ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతుంది. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుంచి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం.

ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలిపారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభినందనలు..

సింగరేణిలో ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడంపై సింగరేణి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి రాష్ట్ర ప్రతిష్టను పెంచాలన్నారు.

ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరి సనోజ్ కుమార్ ఝా, కోల్ కంప్ట్రోలర్ శ్రీ సతీష్ కుమార్, కోల్ ఇండియా సీఎండీ సాయిరాం, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) టి.శ్రీనివాస్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా ఏజీఎం నరేందర్, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ2 మేనేజర్ రాజేశ్వర్, ఆర్కే న్యూటెక్ మేనేజర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా 2026 క్రీడల పోటీల నిర్వహణ ఏర్పాట్లపై వీజ=ఎ=ణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష ..



హైదరాబాద్ నవంబర్ 2 జన తెలంగాణ

హాజరైన మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనా రెడ్డి
దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి వేలాది మంది యువ క్రీడాకారులు, సిబ్బంది పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్ల ప్రణాళిక, పురోగతిపై వివరిస్తున్న అధికారులు
పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎం సలహాదారు కె. రామకృష్ణా రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ (స్పోర్ట్స్) వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలా దేవి, ఇతర ఉన్నతాధికారులు

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 03, 2026

పునరుత్పాదక ఇంధన పథకాల అమలును వేగవంతం చేయాలి

జిల్లా మేనేజర్లు, అమలు సంస్థలకు ు+=జుణజూ వైస్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశం.
రూఫ్‌టాప్ సోలార్, మోడల్ సోలార్ విలేజ్, వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్‌పై ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, నవంబర్ 2: జన తెలంగాణ



రాష్ట్రవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన పథకాల అమలును వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా లక్ష్యాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (ు+=జుణజూ) వైస్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ×ూూ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

సోమవారం హైదరాబాద్‌లోని ు+=జుణజూ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాల మేనేజర్లు, పథకాల అమలు సంస్థల ప్రతినిధులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, రాష్ట్రంలో అమలవుతున్న పునరుత్పాదక ఇంధన కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటు, వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్, పీఎం-కుసుమ్ (ూవీ-ఖఖూఖవీ) పథకం, ఇంధన పొదుపు కార్యక్రమాలు, ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలపై సమీక్షించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులు, ప్రస్తుత పురోగతి, పెండింగ్ అంశాలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాట్లకు ప్రాధాన్యత

గృహజ్యోతి పథకం కింద అర్హులైన లబ్ధిదారుల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును విస్తృతం చేయాలని ఎండీ ఆదేశించారు. ఈ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలపై అర్హులైన వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ, ఇన్‌స్టాలేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్, పీఎం-కుసుమ్ పథకం లక్ష్యాల సాధనకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు.

పెండింగ్ అనుమతులు, తనిఖీలను త్వరితగతిన పూర్తి చేయాలి

పథకాల అమలుకు అవసరమైన వివిధ శాఖల అనుమతులు, పెండింగ్ తనిఖీలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం జరగకుండా జిల్లా మేనేజర్లు, అమలు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అలాగే, ఇంధన పొదుపు, సమర్థవంతమైన విద్యుత్ వినియోగం, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని సూచించారు.

పనితీరుపై నిరంతర పర్యవేక్షణ

జిల్లా మేనేజర్లు, అమలు సంస్థల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని జితేష్ వి. పాటిల్ తెలిపారు. నిర్ణయించిన లక్ష్యాలు, గడువులకు అనుగుణంగా పురోగతి సాధించేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలుకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో ు+=జుణజూ జనరల్ మేనేజర్ జి.ఎస్.వి. ప్రసాద్ గారి తో పాటు వివిధ విభాగాల ఇన్‌చార్జీలు పాల్గొన్నారు. జిల్లాల మేనేజర్లు, పథకాల అమలు సంస్థల ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

క్లీన్ , ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ ఉండాలి

చెత్త సేకరణపై నిర్లక్ష్యం వహించొద్దు
అవసరానికి అనుగుణంగా గ్రీన్ ట్యాంకర్లు
ట్రాఫిక్ క్రమబద్ధీకరపై ప్రత్యేక దృష్టి పెట్టండి
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాదు నవంబర్ 2 జన తెలంగాణ



హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్ సిటీగా, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జూబ్లీహిల్స్ నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని వివిధ ఇన్ఫస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణకు ఐలా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్ తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్స్ ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం అధికారుకు సూచించారు. నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే జలమండలి తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సీఎం సూచించారు.

నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సైబరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ జి. సృజన, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో లక్ష మంది విద్యార్థులకు ఉచిత ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ

టాస్క్-అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) సంయుక్తంగా శిక్షణ కార్యక్రమం.. ప్రభుత్వంపై, విద్యార్థులపై ఎలాంటి ఆర్థిక భారం లేదు : ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), క్లౌడ్ కంప్యూటింగ్‌లో ఉచిత శిక్షణ అందించనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ఇనిషియేటివ్ పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (ూూఖ), ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ూఔ) భాగస్వామ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఇందుకు సంబంధించిన ఒప్పందంపై ఇరు సంస్థల ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వానికి, విద్యాసంస్థలకు, విద్యార్థులకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

643 కళాశాలల్లో విద్యార్థులకు శిక్షణ

రాష్ట్రవ్యాప్తంగా టాస్క్‌తో అనుబంధంగా ఉన్న 643 కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ అందించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ వంటి ఆధునిక సాంకేతిక అంశాల్లో నైపుణ్యాలను పెంపొందించనున్నారు.

కేవలం సైంటిఫిక్, టెక్నికల్ విద్యార్థులకే కాకుండా ఆర్ట్స్, కామర్స్ వంటి నాన్-స్టెమ్ విభాగాల విద్యార్థులకు కూడా ప్రత్యేక శిక్షణ మార్గాలను అందుబాటులోకి తీసుకురానున్నారు. తద్వారా అన్ని విద్యా విభాగాల విద్యార్థులు భవిష్యత్తులో ఏఐ ఆధారిత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా ప్రోత్సహించనున్నారు.

900కు పైగా ఆన్‌లైన్ కోర్సులకు ఉచిత ప్రవేశం

ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్ ద్వారా 900కు పైగా డిజిటల్ కోర్సులను ఒక సంవత్సరం పాటు ఉచితంగా అభ్యసించే అవకాశం కల్పించనున్నారు. అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు డిస్కౌంట్ వోచర్లను కూడా అందించనున్నారు.

కేవలం తరగతి గది బోధనకే పరిమితం కాకుండా ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కన్సోల్ ద్వారా ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు. పరిశ్రమల నిపుణులతో ప్రత్యేక సమావేశాలు, హ్యాకథాన్‌లను నిర్వహించి విద్యార్థులకు వాస్తవిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించనున్నారు.

శిక్షణ పూర్తిచేసిన వారికి ప్రత్యేక జాబ్ ఫెయిర్లు

ఈ కార్యక్రమంలో మరో కీలక అంశంగా శిక్షణ పూర్తి చేసిన విద్యార్థుల కోసం ప్రత్యేక ఉద్యోగ మేళాలను నిర్వహించనున్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించడంతో పాటు, వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

అలాగే కళాశాలల అధ్యాపకులకు కూడా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలపై శిక్షణ అందించనున్నారు. తద్వారా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించేలా అధ్యాపకుల సామర్థ్యాన్ని పెంపొందించనున్నారు.

భవిష్యత్ టెక్నాలజీ రంగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేసే లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. అంతర్జాతీయ సంస్థతో భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన శిక్షణ, ప్రాక్టికల్ అనుభవం, సర్టిఫికేషన్ అవకాశాలు కల్పించనున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వానికి చెందిన ఉన్నతాధికారులు, టాస్క్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది విద్యార్థులు భవిష్యత్ టెక్నాలజీ రంగాల్లో ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కలగనుంది.

తెలంగాణలో కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి: అమిత్ షా

చొరబాటుదారులను దేశం నుంచి తరిమికొడతాం.. ఎస్ఐఆర్ ప్రక్రియను అడ్డుకోవాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోంది



కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఓటు చోరీ పేరుతో కాంగ్రెస్ నిర్వహిస్తున్న ర్యాలీలు చొరబాటుదారులను కాపాడేందుకేనని విమర్శించారు. దేశంలో కేవలం అర్హులైన పౌరులకే ఓటు హక్కు ఉండాలనే లక్ష్యంతోనే ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ చేపడుతున్నామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి బయటకు పంపిస్తామని హెచ్చరించారు.

హైదరాబాద్ భారతదేశంలో అంతర్భాగం కావడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ తీసుకున్న ధైర్యమైన నిర్ణయాలే కారణమని అమిత్ షా గుర్తుచేశారు. నిజాం పాలనకు ముగింపు పలికి హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేసిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ నిర్వహించిన ఓటు బచావో ర్యాలీపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. అది ఓటు బచావో ర్యాలీ కాదని, చొరబాటుదారులను కాపాడే ర్యాలీ అని ఎద్దేవా చేశారు. చొరబాటుదారులు కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకుగా మారారని, అందుకే ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ ద్వారా ఓటర్ల జాబితాలోని అక్రమాలు, డూప్లికేట్ ఓట్లను తొలగిస్తున్నామని వివరించారు. 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకు సమాధానమిస్తూ.. 4.25 కోట్ల మందికి రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నాయని, మూడు కోట్ల మంది మరణించారని, కోటి మందికి డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని, మరో మూడు కోట్ల ఓట్లకు సంబంధించి ఓటర్లు అందుబాటులో లేరని పేర్కొన్నారు. ఇలాంటి ఓట్లను కూడా కొనసాగించాలా? అని ప్రశ్నించారు.

ప్రజల మద్దతుతోనే బీజేపీ విజయాలు

ఎస్ఐఆర్ వల్లే బీజేపీ ఎన్నికల్లో గెలుస్తోందన్న రాహుల్ గాంధీ వ్యాఖ్యలను అమిత్ షా ఖండించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయినప్పుడు ఎస్ఐఆర్ ప్రక్రియ లేదని, 2019లోనూ అది జరగలేదని గుర్తుచేశారు. మరి ఆ ఎన్నికల్లో బీజేపీ ఎలా గెలిచిందో రాహుల్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ, అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతోనే బీజేపీ విజయాలు సాధించిందన్నారు. అస్సాంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చామని, ఢిల్లీలో 30 ఏళ్ల తర్వాత విజయం సాధించామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్‌పై తీవ్ర విమర్శలు

మాక్ పార్లమెంట్ నిర్వహించిన ప్రతిపక్షాలపై అమిత్ షా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసలైన పార్లమెంటులో ప్రధానమంత్రి కాలేరని, కనీసం మాక్ పార్లమెంటులోనైనా ప్రధాని పాత్ర పోషించాలని రాహుల్ గాంధీని ఎద్దేవా చేశారు. రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరిగే కాంగ్రెస్ నేతలు దానికి తగిన గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. ఈవీఎంలు, ఎస్ఐఆర్, చొరబాటుదారుల అంశాలపై పార్లమెంటులో చర్చించేందుకు బీజేపీ సిద్ధంగా ఉందని, రాహుల్ గాంధీకి దమ్ముంటే చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఓడిపోయిన ప్రతిసారీ ఈవీఎంలపై ఆరోపణలు చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం, కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా ఏర్పడ్డాయని ప్రశ్నించారు.

కాంగ్రెస్ హయాంలో అవినీతి.. మోదీ పాలనలో అభివృద్ధి

బియ్యం అక్రమార్కులపై 11 ఖీ×=ం



హైదరాబాద్ నవంబర్ 2 జన తెలంగాణ

బియ్యం కొరత సృష్టించి, ధరలు పెంచుతున్న వారిపై పౌరసరఫరాల శాఖ కఠిన చర్యలు చేపట్టింది. అక్రమ వ్యాపారాన్ని అరికట్టేందుకు దాడులను ముమ్మరం చేసింది. పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఎం. స్టీఫెన్ రవీంద్ర ఆదేశాలతో.. ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ (జుఖీ), తూనికలు-కొలతల శాఖ (లీగల్ మెట్రాలజీ) సంయుక్తంగా అక్టోబర్ 29 నుంచి 31 వరకు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించాయి. ప్రజలను దోపిడీ నుంచి కాపాడటమే లక్ష్యంగా రిటైల్, హోల్‌సేల్ దుకాణాలపై ఈ దాడులు జరిగాయి. దీనిలో భాగంగా మొత్తం 18 వ్యాపార సంస్థలపై చర్యలు తీసుకున్నారు, 11 కేసులు (ఖీ×=) నమోదు చేశారు.

ప్రజను మోసం చేసేందుకు వ్యాపారులు చేస్తున్న అనేక అక్రమాలు ఈ తనిఖీల్లో బయటపడ్డాయి. 25 కిలోల బియ్యం బస్తాలపై 26 కిలోల లేబుల్స్ వేసి తూకంలో మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా, కంపెనీ ముద్రించిన అసలు ధరల పైన ఎక్కువ రేట్లతో కొత్త స్టిక్కర్లను అతికించి అమ్ముతున్నట్లు పట్టుకున్నారు. ట్రేడ్, జీఎస్టీ (+ూ), లేబర్, ఖీూూూ× వంటి తప్పనిసరి లైసెన్సులు లేకుండానే చాలామంది వ్యాపారం చేస్తున్నారని తేలింది. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, దారి మళ్లించడం వంటివి కూడా అధికారులు గుర్తించారు.

ప్రజలను మోసం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సహించదు అనడానికి ఈ దాడులే నిదర్శనం. అధికారులు కేవలం హెచ్చరికలతో సరిపెట్టలేదు. పదేపదే తప్పు చేస్తున్న వారిపై సరూర్ నగర్, జీడిమెట్ల, అల్వాల్ పోలీస్ స్టేషన్లలో వెంటనే 11 ఎఫ్ఐఆర్‌లు (ఖీ×=) నమోదు చేశారు. ఈ వ్యాపారులపై నిత్యావసర వస్తువుల చట్టం, భారతీయ న్యాయ సంహిత (దీచీూ) కింద కేసులు పెట్టారు. ఈ చట్టాల ప్రకారం వీరికి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది.

తెలంగాణలోని ప్రతి పౌరుడికి నిత్యావసర సరుకులు సరైన ధరకు, పారదర్శకంగా అందాలన్నదే పౌరసరఫరాల శాఖ లక్ష్యం. ఇకపైనా ఇలాంటి మోసాలు జరగకుండా, నిరంతర నిఘా ఉంచి అక్రమార్కులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది.

1.1 కేజీల గంజాయి పట్టువేత..



హైదరాబాదు నవంబర్ రెండు జన తెలంగాణ

బాలానగర్ ఎక్సైజ్ సిబ్బంది కలిసి పలు ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా ఎస్. శ్రీకాంత్ బొల్లారానికి చెందిన వ్యక్తి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించారు.

నిందితుడు వద్ద 1.1 కేజీల గంజాయి లభ్యమైనట్లు ఎక్సైజ్ సిబ్బంది తెలిపారు.

నిందితుడు శ్రీకాంత్ను గంజాయిని బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు కుత్బుల్లాపూర్ ఈ. ఎస్. ఆర్. ప్రవీణ్ తెలిపారు.

భిన్నాభిప్రాయాలే ప్రజాస్వామ్యానికి బలం: ఓం బిర్లా

సమాజంలోని చివరి వ్యక్తి సంక్షేమమే ప్రజాప్రతినిధుల లక్ష్యం కావాలి



ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యంలో ఏకాభిప్రాయం, భిన్నాభిప్రాయం రెండూ కీలకమని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. కొత్త ఆలోచనలకు అవకాశం కల్పించి, పాలనలో లోపాలను గుర్తించేందుకు దోహదపడే అసమ్మతిని స్వాగతించాలని, గౌరవించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. రాజకీయ, పార్టీ, సిద్ధాంత విభేదాలకు అతీతంగా రాష్ట్రం, దేశ ప్రగతే అందరి ఉమ్మడి లక్ష్యంగా ఉండాలని స్పష్టం చేశారు.

సంవిధాన్ పక్షోత్సవాల్లో భాగంగా హర్యానా శాసనసభ ఆధ్వర్యంలో పంచకులలో సోమవారం నిర్వహించిన 'జనప్రతినిధి సమ్మేళన్'ను ఓం బిర్లా ప్రారంభించారు. ప్రస్తుత, మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. హర్యానా ఆరు దశాబ్దాల అభివృద్ధి ప్రయాణం భారత ప్రజాస్వామ్య బలానికి, స్థైర్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఆధునిక వ్యవసాయ సాంకేతికతను అందిపుచ్చుకుని దేశ ఆహార భద్రతకు తోడ్పడుతున్న హర్యానా రైతులను ఆయన అభినందించారు. దేశ రక్షణలో రాష్ట్ర యువత చూపుతున్న సాహసాన్ని, అంతర్జాతీయ క్రీడా వేదికలపై క్రీడాకారులు సాధిస్తున్న విజయాలను ప్రశంసించారు.

భారత రాజ్యాంగం కేవలం ప్రభుత్వ నిర్వహణకు మార్గదర్శక చట్రం మాత్రమే కాదని, దేశ ఆత్మగా, నైతిక దిక్సూచిగా నిలుస్తోందని బిర్లా అన్నారు. భాషా, సాంస్కృతిక, మత వైవిధ్యాల మధ్య దేశాన్ని ఏకతాటిపై నిలిపిన రాజ్యాంగ విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

శాసనసభ్యుల పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ బాధ్యత ముగియదని ఆయన స్పష్టం చేశారు. పాలనను క్షేత్రస్థాయిలో ప్రజల సాధికారతకు సాధనంగా చూడాలని సూచించారు. సమాజంలోని అత్యంత బలహీనవర్గాల జీవితాల్లో స్పష్టమైన సామాజిక, ఆర్థిక మార్పు తీసుకురావడమే ప్రజాజీవితానికి నిజమైన కొలమానమని పేర్కొన్నారు. అర్థవంతమైన చర్చలు, సభా మర్యాదల పరిరక్షణలో హర్యానా శాసనసభ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.

కార్యక్రమంలో హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, శాసనసభ స్పీకర్ హర్వీందర్ కల్యాణ్, ప్రతిపక్ష నేత భూపీందర్ సింగ్ హుడా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి మహిపాల్

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 03, 2026

కష్టమంతా రైతులది...! లాభమంతా వ్యాపారులుదా....?

- ధాన్యం ధరల పతనం రైతన్నకు కంటతడి...?
- పత్తికా ప్రకటనలకు పరిమితమైన మండల వ్యవసాయ శాఖ...?
- పెట్టుబడి పెరిగినా.. దిగుబడికి గిట్టుబాటు ధర కరువు...!
- 75 కేజీల బస్తా ధర2,400 నుంచి1,800కు పతనం..
తరుగుల పేరుతో మరో కోత....!





ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలు.. మరోవైపు పెరిగిన సాగు ఖర్చులు.. ఇంకోవైపు వ్యాపారుల ధరల దోపిడీ.. వెరసి పినపాక మండలంలోని వరి రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కష్టపడి పంట పండించినా ఆశించిన గిట్టుబాటు ధర లభించకపోవడంతో పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాక అప్పులే మిగులుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు, ఎండల ప్రభావంతో వరి పంటకు నీటి కొరత ఏర్పడింది. రైతులు తమ చెమటను నీరుగా మార్చి, వాగులు, వంకల్లో అందుబాటులో ఉన్న నీటిని ఇంజన్లు, మోటార్ల సహాయంతో తోడి పొలాలకు అందించారు. పంట ఎండిపోకుండా నానా కష్టాలు పడి సాగును కొనసాగించారు. గతంలో ఎకరా వరి సాగుకు సుమారు రూ. 25 వేల వరకు ఖర్చయ్యేది. ప్రస్తుతం పెరిగిన కూలీ, ఎరువులు, పురుగుమందులు, నీటి తడుల ఖర్చులతో పెట్టుబడి రూ. 40 వేల వరకు చేరిందని రైతులు చెబుతున్నారు.

- కోతల ప్రారంభంలో ఒక ధర.. చివర్లో " సిండికేట్ "ధర....!

వరి కోతలు ప్రారంభమైన సమయంలో 75 కేజీల పచ్చి ధాన్యం బస్తాకు రూ.2,400 వరకు ధర పలికింది. ఇతర జిల్లాల నుంచి వ్యాపారులు వేరే మండలాలలో 4000 రూపాయలు వరకు ధాన్యానికి కొనుగోలు చేసినట్లు రైతులు చెబుతున్నారు. కానీ పినపాక మండలంలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది వ్యాపారులు సిండికేట్ గా మారి ధరలను పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ప్రస్తుతం కోతలు ముమ్మరంగా సాగుతున్న సమయంలో బస్తా ధర రూ. 1,800కు పడిపోయింది. కొద్దిరోజుల వ్యవధిలోనే రూ.600 తగ్గడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలను తమ గుప్పిట్లో పెట్టుకున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని ధరలు తగ్గిస్తున్నారని మండలంలోని రైతన్నలు ఆరోపిస్తున్నారు.

- పచ్చి ధాన్యం అమ్మకానికే మొగ్గు చూపుతున్న రైతన్న...!

ధాన్యాన్ని కోసిన తర్వాత ఆరబెట్టేందుకు అనుకూల వాతావరణం లేకపోవడం, తుఫాన్ల ప్రభావం, కూలీల కొరత తదితర కారణాలతో రైతులు పచ్చి ధాన్యాన్ని విక్రయించేందుకు మొగ్గుచూపుతున్నారు. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.గతంలో వరి కోసి కుప్పలుగా వేసి, పరదాలు పరిచి, ధాన్యాన్ని వేరు చేసి తూకం చేసేవారు. ఆ సమయంలో ధాన్యంలో మట్టి, ఇసుక రేణువులు ఉంటాయనే కారణంతో కొంత తరుగు తీసేవారు. ప్రస్తుతం యంత్రాలతో కోతలు కోసి నేరుగా ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా తరలించి బస్తాల్లో నింపి తూకం వేస్తున్నారు. అయినప్పటికీ ఖాళీ బస్తా బరువును మినహాయించాల్సింది పోయి, అదనంగా రెండు కేజీల వరకు తరుగు తీస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల ప్రతి బస్తాపై రైతులు నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- అధికారులు స్పందించి రైతన్నకు న్యాయం చేయాలి...!

ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతుకు చివరకు అప్పులే మిగులుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పినపాక మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధర కంటే తక్కువకు ఎవరు ధాన్యం కొనుగోలు చేసినా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు. పెట్టుబడిదారుల కబంధహస్తాల్లో చిక్కుకున్న రైతన్న.... అధికారులకు ఎలా ఫిర్యాదు చేస్తారో .... అధికారులు ఎలా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి . పెరిగిన పెట్టుబడులకు అనుగుణంగా ధాన్యం ధరలు లేకపోవడం, వ్యాపారుల ధరల నియంత్రణ, తరుగుల పేరుతో కోతలు, ఎరువుల అధిక ధరలతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, తరుగుల దోపిడీని అరికట్టి, ఎరువులు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పినపాక మండల రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

బోటిగూడెంలో వైద్య శిబిరం ఏర్పాటు.



పినపాక మండల పరిధిలోని బోటిగూడెం గ్రామపంచాయతీ కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ బాపనమ్మ, ఉపసర్పంచ్ ధనలక్ష్మి ప్రారంభించారు. శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని వైద్యులు గ్రామస్తులకు సూచించారు. జ్వరం, ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని వేలం వేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



కూకట్ పల్లి గ్రామం పరిధిలోని సర్వేనెంబర్ 121 నుండి 157 వరకు ఉన్న 33 ఎకరాలు ఉన్న భూమిలోని మూడు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ట్రక్ పార్కును వేలం వేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వ కార్యాలయాలు, పార్కులు, ప్లే గ్రౌండ్ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా మాజీ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గత ప్రభుత్వంలో భూములను కాపాడుతూ వస్తుంటే రేవంత్ సర్కార్ వచ్చిన తర్వాత అన్ని అమ్మ కాలే జరుగుతున్నాయని ఆరోపించారు. అభివృద్ధి కొరకు గతంలో గ్రామ పరిధిలోని పట్టా భూములను స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అందజేస్తే ఇప్పుడు అమ్మకాలు చేసి ఇక్కడ ఉండే 60 బస్తీలకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వేలంవేసే విషయంలో పునరాలోచించి ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు.

అర్హులైన ముస్లిం పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- **మైనారిటీ యువత ఓటర్ నమోదు పై దృష్టి సారించాలి**
- **కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ పాషా పిలుపు**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ముస్లిం యువతీ యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా మైనారిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్కే జానీ పాషా పిలుపునిచ్చారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జానీ పాషా మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభిప్రాయాన్ని ప్రతిబింబించేందుకు ఓటరు నమోదే తొలి అడుగు అని పేర్కొన్నారు. ముఖ్యంగా ముస్లిం మైనారిటీ యువతీ, యువకులు ఓటరు నమోదుపై అవగాహన పెంచుకొని, అర్హులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకునేలా చొరవ చూపాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేందుకు అర్హతలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓటరు నమోదు ప్రక్రియకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. ప్రజాస్వామ్య బలోపేతంలో పట్టభద్రుల పాత్ర కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఎస్కే జానీ పాషా విజ్ఞప్తి

ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి,

- **మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం రామకృష్ణాపూర్ కు చెందిన లింగంపల్లి లక్ష్మి తాను, తన భర్త వృద్ధులమని, తను దివ్యాంగురాలు అని, తన భర్త కూలీగా పనిచేసి పోషిస్తున్నాడని, రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం లింగాల గ్రామానికి చెందిన శివలి జగదీష్ తాను సమాచార హక్కు చట్టం క్రింద అడిగిన సమాచారాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన లక్షెట్టి రాజమల్లు తనకు జి.ఓ. నం.59 క్రింద తన ఇంటి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని శ్రీశ్రీ నగర్ కు చెందిన జనగామ రాజబాబు తాను జి.ఓ. నం.59 క్రింద దరఖాస్తు చేసుకొని రుసుము కూడా చెల్లించడం జరిగిందని, పట్టా ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన మేకల అక్షయ్ కుమార్ ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్, ఇతర నిధులు సత్వరమే మంజూరు చేసి గ్రామంలోని కాలనీలలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, గ్రామంలో శిథిలావస్థకు చేరిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ వేరువేరు దరఖాస్తులు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన జగ్గం బొందయ్య తనకు గ్రామ శివారులో గల భూమిలో కొందరు దౌర్జన్యంగా అక్రమంగా ఇల్లు నిర్మించుకుంటూ విక్రయాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ ప్రతినిధులు 3వ సమావేశాన్ని నిర్వహించి అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 56 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
అనంతరం బీర్సాముండా 151 జయంతిని పురస్కరించుకుని గ్రామస్థాయిలో చేపట్టిన జన జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాల సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ వరకు జన జాతీయ గౌరవ దివస్ లో భాగంగా గిరిజనుల చరిత్ర, వారసత్వం, స్వాతంత్ర పోరాటంలో పాత్ర, మౌలిక వసతులు కల్పన, చిత్రలేఖనం పోటీల నిర్వహణ, గిరిజన సంస్కృతి, స్వాతంత్ర సమరయోధులపై వ్యాసరచన, కథా రచన, కవితలు, క్విజ్ పోటీలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాలపై శిక్షణ శిబిరాలు, విద్య, పోషకాహారం, సంక్షేమ పథకాల అమలు, మొక్కలు నాటడం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, గిరిజన రంగాలలో ప్రతిభ చూపి ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను సన్మానించడం జరుగుతుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అరువులైనవారు ప్రతి ఒక్క పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు



ఉమ్మడి చందానగర్ డివిజన్ లో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి నియోజకవర్గ శాసన సభ్యులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారు ముఖ్య అతిథులుగా హాజరై ఉమ్మడి చందానగర్ డివిజన్ ముఖ్యనాయకులతో ఓటరు నమోదు కార్యక్రమం గురించి చర్చించడం జరిగినది.ఎం ఎల్ ఏ.ఎం ఎల్ సి మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ సమయం తక్కువగా ఉన్నందున ముఖ్య నాయకులు అందరూ కలిసి కట్టుగా ఓటరు నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలి అని,డివిజన్ కి 3000 నుండి 4000 ఓట్లు నమోదు చేయించాలని అని,ప్రతి ఓటరు బీ.ఆర్.ఎస్ పార్టీకి ఓటు వేసేలా ప్రయత్నం చేయాలని సూచించడం జరిగినది. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి చందానగర్ డివిజన్ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ తోలెం కళ్యాణి, డైరెక్టర్ యేసులకు ఘన సన్మానం.



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ పాలనా పర్వంలో, పినపాక నియోజకవర్గ కిరీటంలో నూతన మణిహారంలా నిలిచిన అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తోలెం కళ్యాణి, డైరెక్టర్ యేసు అపూర్వ సన్మాన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని అభినందించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులకు మద్దతుగా ఉంటూ మార్కెట్ కమిటీ కార్యకలాపాలలో పారదర్శకమైన పాలన అందించాలని నూతన నాయకులకు సూచించారు.దళారుల బారిన పడకుండా అన్నదాతలకు అండగా నిలవాలని తోలెం కళ్యాణి నాయకత్వంలో మార్కెట్ కమిటీ భవిష్యత్తులో స్వర్ణయుగాన్ని చూస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి ధన్యవాదాలు.

పినపాక మండలానికి తగిన గుర్తింపునిస్తూ, ఈ సముచిత అవకాశాన్ని ప్రసాదించిన స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి మండల కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నూతన సారథులకు శుభాకాంక్షలు అందజేశారు.

రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి,

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎ.డి. శ్రీనివాస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, సంబంధిత సర్వేయర్లు,అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి మాట్లాడుతూ రీ-సర్వే కోసం కేటాయించిన ప్రతి గ్రామంలో సర్వే ప్రక్రియకు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన సర్వే పనులు, రికార్డుల పరిశీలన తదితర ప్రక్రియలను వేగవంతం చేసి, 9(2) నోటీసుల జారీ వరకు అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేస్తూ, తమకు కేటాయించిన గ్రామాలలో అన్ని అంశాలను పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సై రఘును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు.



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఈ. బయ్యారం ఎస్సై రఘును పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో దిశా కమిటీ అధ్యక్షులు, పొట్లపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల సమ్మయ్య, పాండురంగాపురం సర్పంచ్ భవతి, జగ్గారం సర్పంచ్ సుహాసిని, పాత రెడ్డిపాలెం సర్పంచ్ నాగకుమారి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై రఘుతో ప్రజా సమస్యలు, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ శాఖ ప్రజలకు అందించే సేవలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, పోలీస్ శాఖ సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

నల్లగొండను కరువు జిల్లాగా ప్రకటించాలి :- సిపిఐ

ప్రభుత్వం తక్షణమే కరువు సహాయ చర్యలు చేపట్టాలి.
-ఎల్నినో ప్రభావంతో ఏర్పడ్డ కరువు తీవ్రత పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి.
-ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించిన సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.
-రైతులను ఆదుకోవాలి, పంట నష్టానికి పరిహారం చెల్లించాలి.
-సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





వర్షాభావ పరిస్థితులతో నల్లగొండ జిల్లాలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, ఎండిపోతున్న పంటలను కాపాడలేక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నల్లగొండను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన పరిహారం అందించి తక్షణమే ఆదుకోవాలని కోరారు.

సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన కరువు యాత్రలో భాగంగా సోమవారం నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం రామంతాపురం గ్రామంలో ఎండిపోతున్న వరి పంట పొలాలను పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి లు కలిసి పరిశీలించారు.పంటల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు బాధిత రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.సాగు కోసం ఇప్పటివరకు చేసిన పెట్టుబడులు,అందుబాటులో ఉన్న నీటి వనరులు,బోర్లు,బావుల్లో నీటి మట్టం,విద్యుత్ సరఫరా పరిస్థితి,పంటల దిగుబడిపై పడుతున్న ప్రభావం తదితర అంశాలపై రైతులను అడిగి వివరాలు సేకరించారు.వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసినప్పటికీ వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని, పెట్టుబడులు కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని రైతులు తమ గోడును నాయకుల ఎదుట వెల్లబోసుకున్నారు.

ఈ సందర్భంగా పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ డిండి ఆయకట్టు రైతులు వానాకాలం సీజన్‌లో రైతులు వేలాది రూపాయలు అప్పులు చేసి వరి,పత్తి తదితర పంటలను సాగు చేశారని తెలిపారు.సరైన సమయంలో వర్షాలు కురవకపోవడంతో పంటలు ఎదుగుదల లేక ఎండిపోతున్నాయని,డిండి ప్రాజెక్ట్‌లో నీరు పూర్తి స్థాయిలో పంటలకు రాకపోవడంతో పొట్టదశలో వేలాది ఎకరాల భూమి ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని డిండి మండల రైతంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ముఖ్యంగా బోర్లు, బావుల ఆధారంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో అంతరాయాలు కూడా రైతుల కష్టాలను మరింత పెంచుతున్నాయని అన్నారు.

ఒకవైపు పెట్టుబడుల భారం, మరోవైపు పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడుతున్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కరువును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలోని పలు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించినప్పటికీ ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని సూచించారు. రైతులకు అవసరమైన ఆర్థిక సాయం, సాగునీరు, విద్యుత్ సరఫరా,పంట నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.నల్లగొండ జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై ప్రభుత్వాలు తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పంటల పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి నల్లగొండను పూర్తిస్థాయి కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు తగిన నష్టపరిహారం అందించాలని,పంటల బీమా పరిహారాన్ని ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయాలని కోరారు.రైతులపై రుణభారం మరింత పెరగకుండా వ్యవసాయ రుణాల వసూళ్లను తాత్కాలికంగా నిలిపివేసి రుణ ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు పూర్తిగా ఎండిపోకుండా నీటి వసతి ఉన్న ప్రాంతాల నుంచి అవసరమైన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల్లో సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, బోర్లు, బావులపై ఆధారపడిన రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రస్తుత పరిస్థితుల్లో పంటలతో పాటు భవిష్యత్తులో తాగునీటి సమస్య కూడా తలెత్తే ప్రమాదం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ప్రభుత్వం ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టి వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనోద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి,మండల సహాయ కార్యదర్శులు తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొల్లె శైలేష్,మండల కార్యవర్గ సభ్యులు ఎలిమినేటి హుస్సేన్,నూనె వెంకటేశ్వర్లు,సోమిడి శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎనమల్ల నవీన్,తిరుపారి వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్,శాఖ కార్యదర్శులు చక్రి,శ్రీను,వెంకట్ రెడ్డి,అయోధ్య, రాములు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కాంపల్లి ప్రవీణ్,రైతులు పాల్గొన్నారు.

ఎస్. ఐ .ఆర్, ప్రక్రియ





రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎలక్ట్రోరల్ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. నూతన ఓటరు నమోదు, సవరణలు/మార్పులు, తొలగింపుల కొరకు ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని సూచించారు. ఓటరు జాబితా నుండి తొలగించిన ప్రతి ఓటరును, తొలగించడానికి గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని, స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఫారం 6, 7, 8 దరఖాస్తుల పరిష్కారంలో అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన, రంగోలి పోటీలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో మానవత్వం విధి నిర్వహణలో నిబద్ధత పోలీసుల అసలైన లక్షణాలు



కానిస్టేబుల్ ప్రశాంత్ హోంగార్డు శ్రీనివాస్ లకు ప్రోత్సాహకాలు ప్రశంసా పత్రాలు అందజేత
ప్రజల రక్షణే లక్ష్యంగా విధులు నిర్వహించడంతో పాటు ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు
ఇటీవల ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై ఫిట్స్ వచ్చి అపస్మారక స్థితిలో పడిపోయిన మహిళకు తక్షణ సహాయం అందించి మానవత్వం చాటుకున్న బ్లూకోట్ కానిస్టేబుల్ ప్రశాంత్ హోంగార్డు శ్రీనివాస్ చారిలకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రోత్సాహకాలు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు
ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ
పోలీసుల విధులు కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచి అవసరమైన సమయంలో తక్షణ సహాయం అందించడం కూడా పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు ప్రతి పోలీస్ అధికారి సిబ్బంది మానవత్వం సేవాభావం నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ సమయస్ఫూర్తితో స్పందించి ప్రజలకు మెరుగైన సేవలందించే సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని తెలిపారు పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి,





మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి విద్యార్థినులకు అందిస్తున్న సౌకర్యాలు, వంటగది, భోజనశాల, పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న తరగతి గదుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి, నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోగా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించడంతోపాటు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు

మునుగోడు అభివృద్ధికి డిండి ఎత్తిపోతల పథకమే శాశ్వత పరిష్కారం

●ఎల్‌నినో ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు అధిక పరిహారం అందించాలి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు డిండి ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.

వికసిత్ భారత్ -- జి రామ్ జి కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం కరువు నివారణ చర్యలపై మునుగోడు నియోజకవర్గస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో మునుగోడు నియోజకవర్గం ఒకటని ఈ ప్రాంతానికి శాశ్వతంగా తాగు సాగునీటి సమస్యలను పరిష్కరించాలంటే డిండి ఎత్తిపోతల పథకం పూర్తి కావడమే మార్గమని పేర్కొన్నారు గత ప్రభుత్వం రిజర్వాయర్ల నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలనే అంశంపై స్పష్టత లేకపోవడంతో పనులు ముందుకు సాగలేదని విమర్శించారు

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో చర్చించి ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారులి

ప్రస్తుతం ఎదురైన సమస్యలను పరిష్కరించామని నాగర్‌కర్నూల్ వనపర్తి ప్రాంతాల ప్రజలు ఎమ్మెల్యేల సహకారంతో పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.

మునుగోడు నియోజకవర్గంలోని చిన్న నీటి వనరులను పరిరక్షించేందుకు ఇప్పటికే 300 చెరువులను గుర్తించి ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టి భవిష్యత్తులో నీటి కొరత రాకుండా చెరువులను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసినప్పటికీ ప్రాజెక్టు పరిస్థితి దెబ్బతిన్నదని ఫ్లోరైడ్ సమస్యతో వెనుకబడిన మునుగోడు నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. మునుగోడు అభివృద్ధి కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నానని అయితే తన కృషికి తగిన స్థాయిలో నిధులు రావడం లేదని అన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో పంట దిగుబడులు తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయారని మునుగోడు నియోజకవర్గ రైతులకు అధిక పరిహారం అందించేలా ప్రభుత్వానికి నివేదిక పంపించాలని కలెక్టర్‌ను కోరారు. పంట నష్టపోయిన రైతులతో పాటు కౌలు రైతులను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు

రైతులకు సంప్రదాయ వ్యవసాయ పద్ధతులతో ఆశించిన గిట్టుబాటు ధర లభించడం లేదని సేంద్రియ పద్ధతుల్లో వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించి అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించినప్పుడే రైతులకు నిజమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు.రాబోయే వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి చుక్కను నిల్వ చేసుకునేలా ఇప్పటి నుంచే చెరువుల అభివృద్ధి పనులు చేపట్టాలని రైతన్నలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. కరువు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ యాదాద్రి నల్లగొండ జిల్లాల అదనపు కలెక్టర్లు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండలాల అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అశ్వారావుపేటలో పోలీసుల వాహన తనిఖీలు



పట్టణంలో ఎస్ఐ దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, కార్లు తదితర వాహనాలను తనిఖీ చేస్తూ వాహనదారుల వద్ద అవసరమైన ధ్రువపత్రాలను పరిశీలించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని ఎస్ఐ దేవ్ సింగ్ సూచించారు.
రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతే లక్ష్యంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వర్ణనంది పురస్కార గ్రహీత ఇంగె భాస్కర్‌కు ఘన సన్మానం

●రైతుల సంక్షేమానికి భాస్కర్ సేవలు అభినందనీయం: నాయకులు



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సూరారం గ్రామానికి చెందిన ఉమ్మడి హనుమకొండ--కరీంనగర్ జిల్లాల రైతు రక్షణ సమితి అధ్యక్షుడు ఇంగె భాస్కర్‌కు స్వర్ణనంది పురస్కారం లభించిన సందర్భంగా జిల్లా, మండల స్థాయి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నాయకులు ఇంగె భాస్కర్‌కు శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి, స్వర్ణనంది పురస్కారం అందుకున్నందుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషిని, రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
మంగళవారం నవంబర్ 03, 2026

నవంబర్ 20న రాబోతోన్న 'డానీ' కల్ట్, వైల్డ్ డ్రామాగా ఉంటుంది - మీడియా సమావేశంలో హీరో ఆశిష్ గాంధీ

జన తెలంగాణ సినిమా

రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్‌ల మీద రిజ్వాన్ నిర్మాణంలో కళ్యాణ్‌జీ గోగణ తెరకెక్కించి చిత్రం 'డానీ'. ఈ మూవీలో ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీని నవంబర్ 20న విడుదల చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. ఈ మేరకు సోమవారం నాడు రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌కి సంబంధించిన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..ఆశిష్ గాంధీ మాట్లాడుతూ .. "కళ్యాణ్, నేను, రిజ్వాన్ కలిసి 'నాటకం' చేశాము. మళ్లీ ఇప్పుడు 'డానీ'తో కలిశాం. ఇదొక కల్ట్ వైల్డ్ డ్రామా. ఇందులో రాకేందు గారి పాటలు, సాయి కార్తీక్ గారి మ్యూజిక్ గొప్పగా ఉంటుంది. ఆనంద్ అన్న అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. సేజల్ అద్భుతమైన నటి. నాకు ఈ అవకాశం ఇచ్చిన కళ్యాణ్ జీ గోగణ గారికి థాంక్స్. నవంబర్ 20న మా చిత్రం రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.దర్శకుడు కళ్యాణ్‌జీ గోగణ మాట్లాడుతూ .. 'నిర్మాత రిజ్వాన్, ఆశిష్, నేను కలిసి 'నాటకం' చేశాం. ఆశిష్ కెమెరా ముందు ఉంటే నాకు కూడా కాన్ఫిడెన్స్ వస్తుంది. రిజ్వాన్ గారితో నాకు ఎంతో కంఫర్ట్‌గా అనిపిస్తుంది. ఇలాంటి ఓ డిఫరెంట్ లవ్, రస్టిక్ డ్రామాకి రిజ్వాన్ లాంటి నిర్మాత అయితేనే న్యాయం చేస్తారని అనిపించింది. చివరి నిమిషంలో సేజల్‌ని తీసుకున్నాం. రాకేందు ఉంటే నాకు భరోసాగా అనిపిస్తుంది. ఆనంద్ వర్క్ గురించి అందరూ మాట్లాడుకుంటారు. మా ఆడియో రైట్స్ తీసుకున్న కే మ్యూజిక్‌కి థాంక్స్. నవంబర్ 20న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.నిర్మాత రిజ్వాన్ మాట్లాడుతూ .. 'కళ్యాణ్ గారు, ఆశిష్ గారితో కలిసి నేను 'నాటకం' సినిమా నిర్మించాను. మళ్లీ ఇప్పుడు మేం ముగ్గురం కలిసి 'డానీ' చేశాం. ఈ సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. గోవాలోనే ఎక్కువ భాగం చిత్రీకరించాం. మా మూవీకి మీడియా సపోర్ట్ ఇస్తుందని ఆశిస్తున్నాను. నవంబర్ 20న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి ఆదరించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.రాకేందు మౌళి మాట్లాడుతూ .. "డానీ' టైటిల్ సాంగ్ బాగుంటుంది. మొదటి సారి నేను ఆంగ్లంలో కూడా లిరిక్స్ రాశాను. ప్రేమలోని దశల్ని పట్టి ఇందులో డిఫరెంట్ సాంగ్స్ రాసే అవకాశం వచ్చింది. సాయి కార్తీక్ అద్భుతంగా బాణీలు ఇచ్చారు. ఇదొక డిఫరెంట్ చిత్రం. కళ్యాణ్‌తో నాకు ఇది ఆరో చిత్రం. సేజల్, ఆశిష్ అద్భుతంగా నటించారు. డానీ పాత్ర అందరికీ గుర్తుండిపోతుంది' అని అన్నారు

ఏకే ఆనంద్ మాట్లాడుతూ .. "డానీ' ప్రయాణంలో నాకు అందరూ సపోర్ట్ చేశారు. అందుకే విజువల్స్ అంత బాగా వచ్చాయి.



కె మ్యూజిక్ ప్రతినిధి ప్రియాంక మాట్లాడుతూ .. "మేం 'డానీ' చిత్రానికి సంబంధించిన పాటల్ని విడుదల చేయడం ఆనందంగా ఉంది. నవంబర్ 20న ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నారు. అందరూ చూడండి' అని అన్నారు.

నటి సేజల్ గుప్తా మాట్లాడుతూ .. "డానీ' చిత్రంలో నటించడం ఆనందంగా ఉంది. ఆశిష్ నాకు మంచి మిత్రుడయ్యాడు. నన్ను నమ్మి అవకాశం ఇచ్చిన కళ్యాణ్ గారికి థాంక్స్' అని అన్నారు.

నటుడు అజర్ ఖాన్ మాట్లాడుతూ .. "డానీ'లో నాకు అవకాశం ఇచ్చిన కళ్యాణ్ అన్నకి థాంక్స్. నాకు సపోర్ట్ చేసిన ఆశిష్ గాంధీకి థాంక్స్' అని అన్నారు.

తారాగణం : ఆశిష్ గాంధీ, సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు

సాంకేతిక సిబ్బంది:
దర్శకుడు: కళ్యాణ్‌జీ గోగణ
నిర్మాతలు: రిజ్వాన్
సమర్పణ: కొల్లి గోపాల కృష్ణ
సంగీత దర్శకుడు: సాయికార్తీక్
సహ నిర్మాత: ఖుషి
సినిమాటోగ్రాఫర్: ఏకే ఆనంద్
ఎడిటర్: మణికాంత్
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భార్గవ్ తోట
యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగణ
కో-డైరెక్టర్: సాయిరామ్ జల్లా
సౌండ్ డిజైన్: రిథమ్ స్టూడియోస్
పబ్లిసిటీ డిజైన్: కోటి వర్క్స్
ూ=ూ: సాయి సతీష్

ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం

హైదరాబాద్ నవంబర్ 2 జన తెలంగాణ

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో, కింది అధికారుల సమక్షంలో 'ప్రజావాణి' ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది:
అదనపు కమిషనర్ (పరిపాలన), జీహెచ్ఎంసీ
అదనపు కమిషనర్ (ఆరోగ్యం మరియు పారిశుధ్యం), జీహెచ్ఎంసీ
అదనపు కమిషనర్ (యూసీడీ ఎ ఎస్టేట్స్), జీహెచ్ఎంసీ
డైరెక్టర్ (యూబీడీ), జీహెచ్ఎంసీ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), జీహెచ్ఎంసీ
అదనపు చీఫ్ సిటీ ప్లానర్లు, జీహెచ్ఎంసీ
జాయింట్ కమిషనర్ (రెవెన్యూ), జీహెచ్ఎంసీ
ఎస్టేట్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ
పర్సనల్ ఆఫీసర్, జీహెచ్ఎంసీ
జోన్ల వారీగా స్వీకరించిన ఫిర్యాదులు:
శంషాబాద్ జోన్: 0
రాజేంద్రనగర్ జోన్: 02
చార్మినార్ జోన్: 01
గోల్కొండ జోన్: 01
ఖైరతాబాద్ జోన్: 04
సికింద్రాబాద్ జోన్: 09
ప్రధాన కార్యాలయం: 51
మొత్తం స్వీకరించిన ఫిర్యాదులు: 68

ప్రతి అడుగులోనూ జో నా చేయి పట్టుకుని నడిపించింది..: సూర్య



చెన్నై: 'నా కెరీర్‌లో నేను చాలా తప్పులు చేశాను. చాలాసార్లు కింద పడ్డా. ప్రతిసారి నా చేయి పట్టుకుని తీసుకెళ్లిన వ్యక్తి నా భార్య జ్యోతిక' అని అన్నారు సూర్య. (ూబతీఅఝ) ఆయన కథానాయకుడిగా జీతూ మాధవన్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'సీన్'. (ూఎవఅవ) నజ్రియా కథానాయిక. నస్లేన్ కీలక పాత్ర పోషించాడు. ఈ మూవీ దీపావళి కానుకగా నవంబరు 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చెన్నైలో జరిగిన 'సీన్' ట్రైలర్ వేడుకలో సూర్య మాట్లాడారు.

మీ సహకారం మర్చిపోలేను..

"నా తొలి చిత్రం 'నేరుక్కు నేర్'కు దేవా సర్ సంగీతం అందించారు. ఈ వేదికపై నుంచి ఆయనకు నివాళు లర్పిస్తున్నా. ఇన్నేళ్లలో మీ (అభిమానులు) ప్రేమ కొంచెం కూడా తగ్గలేదు. 500 మంది రక్తదాతలతో ప్రారంభమైన మన ప్రయాణం 5వేల మందికిపైగా రక్తదానం చేసే స్థాయికి చేరింది. ఈ విషయంలో మీ సహకారం మర్చిపోలేను. జీతూ మాధవన్ తీసిన 'రోమాంచం' చూసి నేను, జో పడిపడి నవ్వుకున్నాం. దానికి భిన్నంగా 'ఆవేశం' ఉంటుంది. ఆ రెండింటికన్నా కొత్తగా 'సీన్' ఉంటుంది. ఈ ఏడాది నాకు చాలా స్పెషల్. ఇప్పటికే 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో విజయాలు వచ్చాయి. ఇప్పుడు 'సీన్' విడుదలవుతోంది"

ధనుష్‌కు ధన్యవాదాలు..

"12 ఏళ్ల తర్వాత మళ్లీ తమిళ చిత్రపరిశ్రమకు వచ్చినందుకు నజ్రియాకు కృతజ్ఞతలు. ధనుష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఎందుకంటే దీపావళికి 'సీన్' వస్తుందని ప్రకటించగానే, ఆయన తన సినిమాను వాయిదా వేస్తున్నట్లు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సినిమా నాకు చాలా ఇచ్చింది. నాన్న ద్వారా నాకు ఈ వేదిక లభించింది. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ప్రారంభమై 10ఏళ్లు, 'అగరం' ఫౌండేషన్ ప్రారంభించి 20ఏళ్లు అవుతోంది. ఇవన్నీ సమాజానికి తిరిగి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో సాధ్యమయ్యాయి"

ఆ రెండూ ఉంటే చాలు..

"ఆన్‌లైన్‌లోనే కాదు, ఆఫ్‌లైన్‌లోనూ కష్టపడి పనిచేయండి. జీవితం చాలా అందమైంది. మనం ఊపిరి పీల్చేవరకు, ప్రాణం ఉండే వరకు ప్రతీది మళ్లీ సరిదిద్దుకోవచ్చు. ఏదీ శాశ్వతమైన ఓటమి, ముగింపు కాదు, ఏ బంధమూ పూర్తిగా తెగిపోదు. ప్రతి దాన్నీ సరిచేయగలం. మొదటి నుంచి మళ్లీ ప్రారంభించవచ్చు. '20ఏళ్లలో ఓ ఉద్యోగం సంపాదించాలి.. 25ఏళ్లలో ఇంత సంపాదించాలి.. 35ఏళ్లలో ఓ ఇల్లు కట్టుకోవాలి..' అంటూ చాలా మందికి కలలు ఉంటాయి. నాకు 50 ఏళ్లు దాటాయి. నాకు ప్రశాంతత, మంచి ఆరోగ్యం ఇవి రెండూ ఉంటే చాలనుకుంటున్నాను. ఇవి రెండూ ఉంటే వాటిలోనే అన్నీ ఉంటాయి"

థ్యాంక్యూ జో..

"నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి, నా జీవితంలో ప్రతిదీ సరిగ్గా జరగడానికి, ప్రతి అడుగులోనూ నా చెయ్యి పట్టుకుని నడిపించింది నా భార్య జ్యోతిక. ఆమె ఉత్తమ తల్లి, స్నేహితురాలు, జీవిత భాగస్వామి. బలమైన మహిళ. థ్యాంక్యూ జో.. నా జీవితంలో ఉన్నందుకు నన్ను ఇంత దూరం నడిపించినందుకు." (ఈ సమయంలో జ్యోతిక మాట్లాడుతూ.. సూర్య లాంటి భర్త, ఇలాంటి కుటుంబం దొరకడం నేను చేసుకున్న అదృష్టం. అందరి ప్రేమకు ధన్యవాదాలు అని చెప్పారు).

"సమ్మర్ హాలిడేస్" పిల్లల సినిమా కాదు పిల్లలు నటించిన పెద్దల సినిమా, ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్ - డైరెక్టర్ శ్రీకర్ నయన్

జన తెలంగాణ సినిమా

కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ నయన్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ నెల 6న "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు డైరెక్టర్ శ్రీకర్ నయన్.

- మాది విశాఖ. కాలేజ్ డేస్ లోనే షార్ట్ ఫిలింస్ రూపొందించాను. అలా స్క్రిప్ట్, షార్ట్ ఫిలింస్ మేకింగ్ మీద ఆసక్తి పెరిగింది. చదువులు పూర్తయ్యాక హైదరాబాద్ వచ్చి తెల్లవారితే గురువారం, మరికొన్ని చిత్రాలకు దర్శకత్వశాఖలో పనిచేశాను. కొన్ని కథలు సిద్ధం చేసుకుని అవకాశాల కోసం ప్రయత్నాలు ప్రారంభించాను. మధుర శ్రీధర్ రెడ్డి గారి ద్వారా ధీరజ్ మొగిలినేనిని కలిశాను. ఆయనకు ఒక థ్రిల్లర్ మూవీ కథ చెప్పాను. కథ ఆయనకు నచ్చింది. అయితే ఫిలింమేకింగ్ లో అనుభవం ఉంటే బాగుంటుంది మనం ఖచ్చితంగా చేద్దామని చెప్పారు. ఆ తర్వాత కొన్ని ప్రొడక్షన్ హౌస్ లు అవకాశం ఇచ్చాయి కానీ అక్కడ సినిమా సెట్స్ మీదకు వెళ్లేందుకు చాలా టైమ్ పట్టేలా కనిపించింది. ఆ తర్వాత ధీరజ్ కు సమ్మర్ హాలీడేస్ కథ నచ్చి అవకాశం ఇచ్చారు. ఆయన ఓకే అన్నాక చకచకా కాస్టింగ్, టెక్నీషియన్స్ ఫైనల్ అవడం..ఇలా పనులన్నీ జరిగిపోయాయి.

- ఫస్ట్ మా సినిమాకు అనుకున్న టైటిల్ సమ్మర్ ఫ్రెండ్. రెండు వేర్వేరు ప్రపంచాలు ఉన్న ఇద్దరు పిల్లలు సమ్మర్ లో స్నేహితులు అయితే ఎలా ఉంటుందనే పాయింట్ మీద ఈ కథను రెడీ చేశాను. మనం అమ్మమ్మ ఊరికి సమ్మర్ లో వెళ్లినప్పుడు ఎన్నో మెమొరీస్ ఉంటాయి. క్రికెట్ ఆడటం, తాటి ముంజలు తినడం, అమ్మమ్మ చెప్పే కబుర్లు వినడం, ఊరిలో కొత్త స్నేహాలు..ఇలాంటివి మనందరి జీవితాల్లో చూసి ఉంటాం. అవే ఈ కథకు స్ఫూర్తి. నా జీవితంలో జరిగిన ఘటనలు స్ఫూర్తి అని చెప్పలేను. మాది పిల్లల సినిమా కాదు పిల్లలు నటించిన పెద్దల సినిమా. ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైనర్. మా సినిమాను థియేటర్ లో చూసి ఎక్సిపీరియన్స్ చేయాలి.

- అరుణ్ అమ్మమ్మ పాత్రలో జయసుధ గారు నటించారు. ఆమెకు మా కుటుంబమంతా అభిమానులం. ఆమె అమ్మమ్మ పాత్ర అనగానే మొదటి సీన్ లోనే ప్రేక్షకులు ఓన్ చేసుకుంటారు. అరుణ్, జయసుధ గారి మధ్య వచ్చే సీన్స్ కన్నీళ్లు పెట్టిస్తాయి. ఆ సీన్స్ అన్నీ ప్రేక్షకులు హార్ట్ టచింగ్ గా ఫీలవుతారు. వాసుకి గారిది మంచి ఇంపార్టెంట్ రోల్. నేను ఈ కథ రాసినప్పుడు వాసుకి గారిని పాత్ర కోసం అనుకున్నాను. అలాంటి మంచి యాక్ట్రెస్ కు కీలకమైన పాత్రే ఇవ్వాలని అనిపించింది. మా మూవీలోని మెసేజ్, క్లైమాక్స్ లో స్ట్రాంగ్ డైలాగ్స్ కూడా ఆమెకే ఉంటాయి. హర్షిణి, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్ ఇలా ప్రతి ఒక్కరికీ మంచి రోల్స్ ఉన్నాయి. వాళ్ల పర్ ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంటుంది.

- ఈ సినిమా కోసం వర్క్ షాప్స్ పెట్టాం. అరుణ్, రోహన్ లీడ్ రోల్స్, ఖుషిని మనశంకరవరప్రసాద్ గారు సినిమా ట్రైలర్ చూసి తీసుకున్నాం. వందమంది పిల్లలు కూడా నటించారు. అరుణ్, రోహన్ ఇద్దరూ వెరీ టాలెంటెడ్. గోదావరి యాస కూడా నేర్చేసుకుని నటించారు. కానీ మిగతా వందమంది పిల్లలతో షూటింగ్ చేయడం అంత సులువుగా జరగలేదు. వాళ్లు ఒకరు ఉంటే మరొకరు దొరికేవారు కాదు ఎక్కడో ఆడుకునే వారు.



- సమ్మర్ హాలిడేస్ సినిమా సమ్మర్ కు రిలీజై ఉంటే చాలా బాగుండేది. కానీ మాకు సమ్మర్ స్లాట్ దొరకలేదు. జూలైలో రిలీజ్ కు వద్దామని అనుకున్నా అప్పుడు చెన్నై లవ్ స్టోరీ రిలీజ్ ఉంది కాబట్టి ధీరజ్ వెయిట్ చేద్దామన్నారు. అలా డేట్ మారుతూ ఈ నెల 6న రిలీజ్ కుదిరింది. మనం ఈ మధ్య బ్లడ్ షెడ్, యాక్షన్ , వయలెంట్ మూవీస్ చూసి చూసి విసిగిపోయి ఉన్నాం. ఇలాంటి టైమ్ లో సమ్మర్ హాలీడేస్ మూవీ ప్లెజెంట్ ఎమోషన్స్ తో వెళ్తూ మన మొహం మీద చిన్న చిరునవ్వు తెప్పిస్తుంది. ఇలాంటి టైమ్ లో సమ్మర్ హాలీడేస్ వంటి ఫీల్ గుడ్ మూవీని ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. వాళ్లు కూడా ఈ తరహా సినిమా కోసం వేచి చూస్తున్నారు.

- రోహన్ ఒక ప్రాబ్లమ్, అరుణ్ కు ఒక ప్రాబ్లమ్ ఉంటుంది. సమ్మర్ హాలీడేస్ లో వారి వారి సమస్యలను ఎలా డీల్ చేసుకున్నారు అనేది మా మూవీలో చూస్తారు. ఈ కథలో మేసేజ్ చెప్పేకంటే సత్యం సుందరం సినిమా లాంటి కథ చూపించాలని అనిపించింది. రోహన్, అరుణ్ పాత్రలు సత్యం, సుందరం పాత్రల్లా అనిపిస్తాయి. మా సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడే అరుణ్ కు 35 ఇది చిన్న కథ కాదు సినిమాకు నేషనల్ అవార్డ్ వచ్చింది. ఆ విషయం తెలిసినప్పుడు అరుణ్ తో పాటు మా టీమ్ అంతా చాలా హ్యాపీగా ఫీలయ్యాం.

- మా మూవీ సక్సెస్ పట్ల నేను, ధీరజ్ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. మా సినిమాను ధీరజ్ తన క్లోజ్ సర్కిల్ కు చూపించారు. ప్రతి ఒక్కరూ బాగుందనే రెస్పాన్స్ ఇచ్చారు. ఈ దీపావళికి మా సమ్మర్ హాలీడేస్ మంచి సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం.

అంగరంగ వైభవంగా ూూ ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో డ "చాణక్య" టీజర్ లాంచ్



జన తెలంగాణ సినిమా

ూూ ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో అత్యంత ఘనంగా నిర్మాతలు రాజేశ్వర శర్మ కూచి, ఆదిత్య డొక్కర, గోపాల్ దాయిమ, వినోద్ గార్లపాటి లాంచ్ చేయడం జరిగింది. అలాగే జనపదం జానపదం లోగోను రాజేశ్వర శర్మ, నరసింహ లాంచ్ చేశారు. ఇదే సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరైన నటుడు ఘర్షణ శ్రీనివాస్ తాండవం లాంచ్ చేయడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రహ్లాదా చార్యులు, నాగరాజు సోమిశెట్టి కలిసి చాణక్య టీజర్ లాంచ్ చేశారు. రాజేశ్వర శర్మ స్వీయ నటనా దర్శకత్వంలో ఉన్న ఈ చిత్రంలో వైభవ్ తదితరులు నటించనున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ... "నా వ్యాపారంలో ఆంజనేయస్వామి అలాగే వెంకటేశ్వర స్వామి భాగస్వాములుగా నేను భావిస్తాను. ఆయన నాకోసం ఒక మనిషిని పంపించారు, వారి ముందు నేను దోసిలి పట్టమన్నారు వెంకటేశ్వర స్వామి" అన్నారు.

ప్రహ్లాదా చార్యులు మాట్లాడుతూ... "మనం ఏం అనుకున్న భగవంతుడి నిర్ణయం. ఆయన చెప్పినది నేను బాధ్యతగా తీసుకుంటున్నాను. ఎటువంటి వ్యాపారం చేసిన గొప్పగా అలాగే చాలా మంచిగా నలుగురికి ఉపయోగపడేలా చేయాలి" అన్నారు.

నటుడు ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ... "ూూ ప్రొడక్షన్స్ బ్యానర్ లోగో లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా నమస్కారం. ఇక్కడ కళాకారులకు గొప్ప అవకాశాలు ఉన్నాయి, వాడికి ఇది మంచి ఉపాధి. ఆ కళను బయటికి తీసుకుని వచ్చే సంకల్పాన్ని శర్మ గారు తీసుకున్నారు. ూూ ప్రొడక్షన్స్ ఉన్నత స్థాయికి చేరాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నాగరాజు సోమిశెట్టి మాట్లాడుతూ... "వేదిక పై ఉన్న మా గురువులకు, నన్ను ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన వారికి నా కృతజ్ఞతలు. ఈ కథ చాలా అద్భుతంగా ఉండబోతుంది. ఈ కథకు స్క్రీన్ ప్లే, డైలాగ్స్ రాస్తున్న వ్యక్తిని నేనే. చిన్న సినిమాల ప్రారంభమై అందరూ మాట్లాడుకునేలా ఉండబోతుంది. మరొకసారి ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు అనుకుంటున్నాను" అన్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775